**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపి రాహుల్‌గాంధీపై బిజెపి హత్యాయత్నం కేసు పెట్టింది. గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన తోపులాటలో రాహుల్‌గాంధీ తోయడం వల్లే తమ ఇద్దరు ఎంపిలు గాయపడ్డారని బిజెపి ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి రాహుల్‌గాంధీపై కేసు పెట్టింది. 'మా పార్టీ రాహుల్‌గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాడి చేయడంతోపాటు దాడికి ప్రేరేపించారని ఫిర్యాదు చేశాం. నిరసన సమయంలో ఏం జరిగిందో ఎంపిలు ఇప్పటికే చెప్పారు' అని బిజెపి నేత అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్ల డించారు. 'రాహుల్ వైఖరి ఆమోదయోగ్యమైంది కాదు. అలాగే నేరపూరితమైంది కూడా. అందుకే ఈ రోజు మేమంతా ఆయనపై ఫిర్యాదు చేశాం. పార్లమెంట్‌లోకి శాంతియుతంగా వెళ్లేందుకు భద్రతా సిబ్బంది ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించారు. ఆ దారిలో వెళ్లాలని పదేపదే అభ్యర్థించారు. కానీ రాహుల్ మాత్రం ఆ అభ్యర్థనను తిరస్కరించారు' అని మరో ఎంపి బన్సూరి స్వరాజ్ చెప్పారు.

**అమిత్‌షా వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చేందుకే : రాహుల్‌గాంధీ**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చేందుకే బిజెపి రాహుల్‌గాంధీపై ఈ ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. 'అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు చేశారు. అలాగే అదానీ అంశంపై చర్చ వారికి ఇష్టం లేదు' అని రాహుల్‌గాంధీ అన్నారు. ఖర్చే, రాహుల్‌గాంధీ గురువారం సాయంత్రం ఢిల్లీలో మీడియాలో మాట్లాడారు.



# సహజీవనం హైందవ సంప్రదాయానికి విరుద్ధం

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** హిందూ సాంప్రదాయంలో సహజీవనం తప్పుడు విధానమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకం అన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో సామాజిక వ్యవస్థ దెబ్బతింటున్నదని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ బ్రిటన్‌లో అతిపెద్ద సమస్య సహజీవనమేనని పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవలే బ్రిటన్ పార్లమెంట్‌కు వెళ్లినపుడు తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లిచేసుకోకపోతే అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే వాళ్ల భవిష్యత్తు ఏంటి అని ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళితే అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించామని గడ్కరీ అన్నారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటున్నదని కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగాఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు వెయ్యిమంది పురుషులు ఉంటే అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషులు అర్హులని ఆయన అన్నారు.

# రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సార్వభౌమత్వం కోల్పోయిన జర్మనీ



## రష్యా అధినేత పుతిన్ ఎద్దేవా

**మాస్కో, డిసెంబరు 19:** రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఐరోపా దేశమైన జర్మనీ సార్వభౌమత్వాన్ని కోల్పోయిందని రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ఎద్దేవా చేశారు. వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడూ రష్యా యుద్ధంలో సాధించిన విజయాలను దాని ఆర్థిక వ్యవస్థే నిర్ణయిస్తుందని అభిప్రాయపడ్డారు. రష్యా జిడిపి వృద్ధి రేటు ఈ యేడాది 4 శాతంగా అంచనా వేయడంతో.. ఇన్నాళ్లు దేశాన్ని ఆర్థికంగా అణచివేయాలని విదేశీ శక్తులు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని ఆయన వెల్లడించారు. దేశంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టి కేవలం 2.3 శాతానికి చేరిందని చెప్పారు. చాలా పరిశ్రమలు బలమైన వృద్ధిని నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలు నిద్రాణ దశలో ఉన్నాయని సంతృప్తి పడకూడదని.. మిగిలిన దేశాలు ముందడుగు వేస్తున్నాయన్నారు. దేశభక్తి అనేది గుండెల్లో ఉండాలని పుతిన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ సార్వభౌమాధికారాన్ని కోల్పోయిందని వ్యాఖ్యానించారు. రష్యా సైనికులు రోజుకు ఒక చదరపు కిలోమీటరు చొప్పున ఉక్రెయిన్ భూభాగాన్ని విముక్తి చేస్తున్నారని వెల్లడించారు. కర్స్క్ ప్రాంతంలో కీవ్ దళాలను తరిమి కొడుతున్నారని వ్యాఖ్యానించారు.

**ఉత్తర కొరియా క్షిపణులు వాడుతున్న రష్యా..**

ఉక్రెయిన్‌పై రష్యా దళాలు ఉత్తర కొరియా క్షిపణులను ప్రయోగిస్తున్నాయి. ఈ విషయాన్ని యుకెకు చెందిన కాన్‌ఫ్లిక్ట్ ఆర్మమెంట్ రీసెర్చ్ సంస్థ ఐరాస భద్రతా మండలికి వెల్లడించింది. జూలై, ఆగస్టులో ఉక్రెయిన్ భూభాగం నుంచి నాలుగు క్షిపణి శకలాలను సేకరించారు. ప్యాంగ్‌యాంగ్‌లో క్షిపణులు తయారుచేసి.. వాటిని ఉక్రెయిన్ యుద్ధంలో వాడుతున్నారనడానికి ఇదే తొలి ఆధారమని సదరు సంస్థ పేర్కొంది.

తాజాగా ఉక్రెయిన్ సరిహద్దుల్లో పోరాడుతున్న దాదాపు 100 మంది ఉత్తరకొరియా సైనికులు మరణించిన విషయాన్ని దక్షిణ కొరియా ధ్రువీకరించింది. ఈ విషయాన్ని సియోల్ చట్టసభ సభ్యుడు ఒకరు వెల్లడించారు. దాదాపు 10 వేల మంది ఉత్తరకొరియా సైనికులను రష్యా నియమించుకున్న విషయం తెలిసిందే.



# నాసోదరుని కుట్రపూరితంగా ఇరికిస్తున్నారు: ప్రియాంక

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** తనప్రమేయం లేకపోయినా నాసోదరుడు రాహుల్‌గాంధీని బిజెపి కావాలనే కుట్రపూరితంగా అప్రతిష్టపాలు చేస్తోందని వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. పార్లమెంటులో బిజెపి, కాంగ్రెస్ పార్టీల బాహాబాహీలో ముగ్గురు ఎంపిలకు గాయాలయిన సంఘటనపై బిజెపి రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదులు చేసింది. తమపార్టీ ఎంపిలపై దాడిచేసి రాహుల్ గాంధీ దుడుకుచేష్టలవల్లనే గాయపరిచారని ఆరోపించింది. బిజెపి నేతల ఫిర్యాదులపై ప్రియాంక స్పందించి కుట్రపూరితంగానే తన సోదరుడిని ఇరికిస్తున్నారన్నారు. బిజెపి గూండాగిరీనుంచి ప్రజలను తప్పించేందుకు ఈదుశ్చర్యలకు పాల్పడుతున్నదని ఆమె ధ్వజమెత్తారు. రాహుల్‌గాంధీ అంబేద్కర్‌ఫోటో చేతపట్టుకుని జైభీమ్ అని శాంతియుతంగా పార్లమెంటులోకి ప్రవేశించబోతుంటే బిజెపి ఎంపిలు ఆయన్ను అడ్డుకున్నారని ఆరోపించారు. గడచిన కొన్ని రోజులుగా మేం ఆందోళన శాంతియుతంగా చేస్తున్నామని, వెళ్లేవారికి దారి ఇచ్చి మరీ నిరసన తెలిపామన్నారు. గురువారం తాముచేస్తున్న నిరసనలను వారు కావాలనే అడ్డుకుని గూండాగిరీని బయటపెట్టుకున్నారని ప్రియాంక ఆరోపించారు. హోంమంత్రి అమిత్‌షాను రక్షించుకునేందుకు ఈ కుట్రలో తన సోదరుడిని ఇరికిస్తున్నారని ఆమె విమర్శించారు. నాకళ్లెదుటే మా పార్టీ అధ్యక్షుడు ఖర్గేను తోసివేయడంతో ఆయన పడిపోయారని ఆ తర్వాత సిపిఎం ఎంపిని కూడా తోసివేయడంతో ఆయన ఖర్గేపై పడ్డారని ఇదంతా కుట్రపూరితంగానే జరిగిందని ప్రియాంక వెల్లడించారు. ఈసందర్భంగా దమ్ముంటే బిజెపి ఎంపిలు జైభీమ్ నినాదాలుచేయాలని సవాల్ చేసారు. ఈసంఘటనపై ఖర్గే లోక్‌సభ స్పీకర్‌కు లేఖరాసారు. బిజెపి ఎంపిలు తోసివేయడంవల్లనే తాను పార్లమెంటు బయట గాయపడ్డానని అందుకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తన మోకాలికి గాయం అయిందని ఇప్పటికే తాను శస్త్రచికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రతిగా బిజెపి రాహుల్ గాంధీపై పోలీస్‌కేసు నమోదుచేసింది. కొందరు మహిళా ఎంపిలు తమపట్ల రాహుల్ ఆపార్టీ నాయకులు అనుచితంగాను దౌర్జన్యకరంగా వ్యవహరించారంటూ ఆరోపణలుచేసారు. బిజెపి నాగాలాండ్ ఎంపి ఫాంగాన్ కోన్యాక్ రాహుల్ గాంధీ తమపట్ల అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీకూడా తమ మహిళా ఎంపిలు పార్లమెంటు స్ట్రీట్‌పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి బిజెపి ఎంపిలు తమపై అనుచితంగా వ్యవహరించారంటూ ఆరోపణలుచేసారు.

# నిరసన సమయంలో రాహుల్ అనుచితంగా ప్రవర్తించారు



## కాంగ్రెస్ అగ్రనేతపై బిజెపి మహిళా ఎంపి ఆరోపణలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** పార్లమెంట్ ప్రాంగణంలో అధికార, ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాంగణంలో ఆయన తనను అసౌకర్యానికి గురి చేశారంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్లకార్డు పట్టుకుని శాంతియుతంగా మేము నిరసన తెలుపుతున్నాం. అదే సమయంలో రాహుల్‌గాంధీ నాకు సమీపంగా వచ్చారు. అంతేకాకుండా ఆయన నాపై అరిచారు. అనుచితంగా ప్రవర్తించారు. ఒక మహిళగా ఎంతో అసౌకర్యానికి గురయ్యా. ఆయన ఈ విధంగా ప్రవర్తించి ఉండకూడదు అని బిజెపి ఎంపి పేర్కొన్నారు. దీనిపై రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ చర్యలతో నా గౌరవానికి, ఆత్మవిశ్వాసానికి తీవ్ర గాయమైంది. ఆదివాసీ వర్గానికి చెందిన సభ్యురాలినైన నాకు మీరే రక్షణ కల్పించాలి అనికోరారు. మరోవైపు ప్రాంగణంలో జరిగిన ఘటనలో అధికార పక్షం ఎంపిల కారణంగా తమకూ గాయాలు అయ్యాయంటూ కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. కాగా.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు ప్రతిపక్ష ఎంపిలు ఆందోళన చేపట్టగా మరోవైపు, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం ఎంపిలు కూడా నిరసన చేశారు. ఎంపిల ఆందోళనతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లోని ద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపిలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టిన సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపిలు కూడా వచ్చారు. వీరిని లోపలికి వెళ్లనీయకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని బిజెపి ఆరోపించింది. ఈ క్రమంలో బిజెపికిచెందిన ఇద్దరు ఎంపిలు గాయపడ్డారు. రాహుల్ కారణంగా ఓఎంపికి గాయాలయ్యాయని ఆపార్టీ ఆరోపించింది. అదే సమయంలో రాహుల్ తనపట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఎంపి ఫంగ్నోన్ కొన్యాక్ ఆరోపించారు.

# అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా దేశవ్యాప్త ఆందోళన

## ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవమానించారని అందుకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని అన్నారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే రాహుల్ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. అమిత్‌షాను బర్తరఫ్‌చేయాలని డిమాండ్‌చేసామని, అది జరగదని మాకు తెలుసని అందుకే నిరసనలు చేపట్టామన్నారు. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యల అంశంనుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి ఇతర అంశాలను లేవనెత్తుతోందని బిజెపి ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారని నన్ను నెట్టివేసారని, బ్యాలెన్స్ తప్పడంతో తాను కిందపడిపోయానని ఖర్గే అన్నారు. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ ఆలోచనలు రాజ్యాంగానికి అంబేద్కర్‌కు వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేత లోక్‌సభలోప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.

అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకుగాను అమిత్‌షా క్షమాపణలుచెప్పి తన మంత్రిపదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఆదాని వ్యవహారంపైనా తమ డిమాండ్ లేవనెత్తుతామన్నారు.



# రెండు బస్సు ప్రమాదాల్లో 53 మంది మృతి

## 76 మందికిపైగా గాయాలు

**కాబూల్, డిసెంబరు 19:** ఆఫ్ఘనిస్తాన్ సెంట్రల్ ప్రాంతంలో రెండు బస్సులు ఢీకొనడంతో సుమారు 53 మందికిపైగా చనిపోయారు. కొన్ని డజన్లమంది ప్రయాణీకులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఘజిని ప్రావిన్స్‌లోని హైవేపై ఈప్రమాదం జరిగింది కాబూల్, దక్షిణ కాందహార్ నగరాల్లో ఈ ప్రమాదాలు జరిగాయి. ప్యాసింజర్ బస్సు ఒకటి ఇంధన ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో సెంట్రల్ ఘజిని ప్రాంతంలో కొందరున రపయాణీకులు గాయపడ్డారు. మరో సంఘటనలో ఒక బస్సు అండార్ ప్రాంతంలోని తూర్పుజిల్లాలో ఒక ట్రక్కును ఢీకొట్టింది. గజిని గవర్నర్ ప్రతినిధి అయిన హాఫీజ్ ఒమర్ మాట్లాడుతూ సుమారు 50 మందికిపైగా ఈరెండు ప్రమాదాల్లో చనిపోయారు. తాలిబన్ చీఫ్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ 52 మందికిపైగా మృతులు ఉన్నారని, 65 మంది గాయపడినట్లు తెలిపారు. ఇతర అధికారులు మాత్రం 76 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారని తెలిపారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తునకు ఆదేశించామని ప్రమాదాలకుగల కారణాలు తెలుసుకని అవసరమైన తక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. గాయపడినవారిని ఘజినిలోని ఆసుపత్రులకు తరలించామని మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. విషమంగా ఉన్నవారిని కాబూల్‌కు తరలించామని, మహిళలు, చిన్నారులు కూడా వీరిలో ఉన్నట్లు కాబూల్‌ప్రతినిధి తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లో తరచూ ఇలాంటిప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్ల స్థితి అధ్వాన్నంగా మారడమే ఇందుకు కారణం.

# గుట్టుచప్పుడుకాకుండా తల్లిని పూడ్చిపెట్టే యత్నం

## పోలీసుల రంగప్రవేశంతో పట్టుబడిన పుత్రరత్నం

**కోచి, డిసెంబరు 19:** మధుమేహ వ్యాధితో బాధపడుతున్న తల్లిని పూటుగా తాగివచ్చిన కొడుకు పైశాచికంగా తల్లిని ఇంట్లోనే పూడ్చిపెట్టే ప్రయత్నంచేసిన ఉదంతం ఇది. కోచిలోని 42వ డివిజన్ వెన్నాల సౌత్‌లో అల్లికెఎ అనే 78 ఏళ్ల వృద్ధురాలిని బంధువులకు కూడా తెలియజేయకుండా పూడ్చిపెట్టేప్రయత్నం చేసాడు. 50 ఏళ్లప్రదీప్ అనే కొడుకును పోలీసులు అదుపులోకి తీసుకున్నాడు.

గురువారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ప్రదీప్ ఒకమృతదేహాన్ని పూడ్చిపెట్టేందుకు గొయ్యితవ్వుతున్నాడని తన ఇంటి బయట గొయ్యి తవ్వుతుండటాన్ని చూసిన ఇరుగుపొరుగు నివాసితులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే రంగప్రవేశం చేసారు. నిందితుడిని ప్రశ్నిస్తే తనతల్లి చనిపోయిందని, అన్ని క్రతువులను పూర్తిచేసిన తర్వాత మృతదేహాన్ని పూడ్చిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు. ఆ సమయంలో ఆతడు పూర్తిగా తాగిఉన్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. ప్రదీప్ తల్లి అలి మధుమేహ బాధితురాలు. డాక్టర్లు ఆమెకాలిని తొలగించాలని సూచించారు. టైర్‌రిపేరింగ్ షాపులు నిర్వహిస్తున్న ప్రదీప్ తరచూ ఇంట్లో గొడవ పడేవాడు. మద్యంమత్తులో తూగుతూ ఉండేవాడు. వీరికి ఇద్దరు కుమారులున్నారని పోలీసులు తెలిపారు. గుంతలో పూడ్చిన మృతదేహాన్ని పోలీసులు వెలికి తీసి ఎర్నాకుళం వైద్యకళాశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మృతికి గల కారణాలు పోస్టుమార్టం నివేదికతోనే నిర్ధారిస్తామన్నారు. ప్రస్తుతం ప్రదీప్‌ను ముందస్తుగా అరెస్టులో ఉన్నాడని, అయితే ఆతడు మాత్రం సహజసిద్ధంగానే తన తల్లిచనిపోయిందని చెపుతున్నాడు. అసహజ మరణం కింద బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 194 కింద కేసునమోదు చేసామన్నారు. పోస్టుమార్టం నివేదిక రాగానే తాము కారణాలు అన్వేషించి కేసు దర్యాప్తుచేస్తామన్నారు.

# తాగునీటిని అడ్డంపెట్టుకుని గాజాలో మారణహోమం సృష్టిస్తున్న ఇజ్రాయెల్



**టెల్‌అవీల్, డిసెంబర్ 19:** సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. వైమానిక, భూతల దాడులతో హమాస్‌పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ తాగునీటిని కూడా అడ్డం పెట్టుకుని గాజాలో మారణహోమం సృష్టిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. గాజాలోని పాలస్తీనియన్లకు సరిపడా తాగునీరు అందకుండా ఇజ్రాయెల్ అడ్డుపడుతోందని అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ వాచ్ ఆరోపించింది. అంతర్జాతీయ సమాజం ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించినప్పుడే సమస్య పరిష్కారమవుతుందని పేర్కొంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ ప్రారంభించిన నాటి నుంచి గాజాస్ట్రిప్‌లో చోటుచేసుకున్న పరిణామాలపై హెచ్‌ఆర్‌డబ్ల్యు గురువారం ఓ నివేదిక విడుదల చేసింది. దాడులు ప్రారంభమైన నాటి నుంచే అక్కడి పాలస్తీనియన్లకు సరిపడా నీరు అందకుండా ఇజ్రాయెల్ అడ్డుపడుతోందని నివేదికలో పేర్కొంది. గాజాలోని తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఇజ్రాయెల్ నుంచే పైప్‌లైన్ ద్వారా నీరురావాలి. గాజాలోని పాలస్తీనియన్లకు సరిపడా తాగు నీరు అందకుండా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటోంది అని పశ్చిమాసియి హెచ్‌ఆర్‌డబ్ల్యు డైరెక్టర్ లామా ఫకి వెల్లడించారు. ఇజ్రాయెల్ నీటి కొరత ఎలా సృష్టిస్తోందన్న దానిపై 184 పేజీల నివేదికను వెలువరించారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీల ద్వారా మానవతా సాయంకింద గాజా స్ట్రిప్‌లోని ప్రజలకు అందించే మంచినీటి పరికరాలను కూడా ఇజ్రాయెల్ అడ్డుకుంటోంది. గాజాలో దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ ఇదే అదునుగా అక్కడి నీటి సరఫరా వ్యవస్థలను నాశనం చేస్తోంది.

# జమ్ముకాశ్మీర్ కుల్గాంలో ఎన్‌కౌంటర్

## భద్రతా బలగాల కాల్పుల్లో అయిదుగురు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్, డిసెంబర్ 19:** జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో గురువారం, ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో అయిదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుల్గాం ప్రాంతంలో ఉగ్రవాద ఉనికికి సంబంధించి సమాచారం అందడంతో భద్రా బలగాలు, పోలీసులు కలిసి సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాయి. బెహిబాగ్ ప్రాంతంలోని కద్దర్‌లో నిర్బంధ తనిఖీలు నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ప్రతిదాడికి దిగారు. ఈ ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు ఉగ్రవాదులు మృతి చెందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో గాలింపు కొనసాగుతోంది. ఈ మధ్యకాలంలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య వరుస కాల్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇన్నాళ్లు పూంఛ్, రాజౌరీ తదితర జిల్లాల్లోనే క్రియాశీలకంగా ఉన్న ఉగ్ర ముఠాలు ఇప్పుడు ఇతర జిల్లాల్లోను క్రియాశీలకంగా మారాయి. ఈ ముఠాలపై భారత భద్రతా బలగాలు దృష్టిసారించాయి.

## టిడిపి కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన గండి బాబ్జి

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా వేదికలో గురువారం రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని అన్నారు. అందులో భాగమే ప్రతిరోజు రాష్ట్ర ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు.

## 'యూనియన్ నారీ శక్తి' పథకంపై అవగాహన సదస్సు

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఉమెన్స్ వింగ్ యూనియన్ నారీ శక్తి స్కీమ్ పై అవగాహనా సదస్సును గురువారం నిర్వహించింది. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ నరసింహ కుమార్ మాట్లాడుతూ, నారీ శక్తి పథకం ముఖ్య లక్షణాలను వివరించారు. యూనియన్ నారీ శక్తి పథకం వ్యాపారంలో మహిళలకు సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఇది కేవలం క్రెడిట్ సౌకర్యాలను అందించడమే కాకుండా నైపుణ్యాభివృద్ధి, మార్గదర్శకత్వం సలహా సేవలను కూడా అందించడానికి రూపొందించిందని తెలిపారు. యూనియన్ నారీ శక్తి పథకం మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతుగా వర్కింగ్ క్యాపిటల్ మరియు టర్మ్ లోన్‌లతో సహా వివిధ రుణ సౌకర్యాలను అందిస్తుంది. రుణ మొత్తం కనిష్టంగా రూ. 2 లక్షలతో మొదలవుతుంది తెలిపారు. గరిష్ట సీలింగ్ లేకుండా ఉంటుంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రుణ పరిమితి రూ. 20 లక్షలు. అదనంగా, సి.జి.ఎం.ఎస్. ఈ పథకం కింద ఎక్స్పోజర్ కవర్ అయితే ఎటువంటి కొలెట్రల్ సెక్యూరిటీ అవసరం లేదని నారీ శక్తి శాఖ మేనేజర్ ముకుంద ప్రియ వివరించారు. రూ. 2 కోట్ల వరకు రుణాలకు ప్రాసెసింగ్ ఛార్జీలను కూడా మాఫీ చేస్తున్నామని రూ. 2 కోట్ల కంటే ఎక్కువ రుణాలకు 50% రాయితీని అందిస్తున్నామని తెలియజేశారు. డా.వై.గీతా శ్రీకాంత్, మహిళా విభాగం చైర్ పర్సన్, శ్రీమతి.ఎ. లీలా రాణి, వైస్ చైర్‌పర్సన్ , పలువురు మహిళా పారిశ్రామికవేత్తలు కూడా సమావేశంలో పాల్గొని, పథకం ద్వారా అందించిన అవకాశాలపై వారి అనుభవాలను పంచుకున్నారు.

## జనవరి 4న విశాఖలో నావికాదళ విన్యాసాలు

(మొదటి పేజీ నుంచి)

జరుగుతాయని వెల్లడించారు. నేవీ తరపున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని, క్రంటోల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ అజిత, కమాండర్లు వై.కె. కిషోర్, మనోజ్ కుమార్, లెఫ్టినెంట్ కమాండర్లు సంజిబ్ శరణ్, ఉజైర్ కుస్రో, డీఆర్వో బీహెచ్. భవానీ శంకర్, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ నుంచి)

అభ్యంతరాలు రాగా 3,855 వినతులను పరిష్కరించామని, ఇంకా 420 పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సమావేశానికి భాజపా తరఫున హాజరైన ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పలు అంశాలను ఎన్నికల జాబితా పరిశీలకుల దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఓటర్ల జాబితాలో తప్పిదాలు జరిగాయని, జనాభా నిష్పత్తికి, ఓటర్ల నిష్పత్తికి భారీ వ్యత్యాసాలు వచ్చాయని చెప్పారు. బోగస్ ఓట్లను స్వయంగా పరిశీలించి గుర్తించామని, అధికారులకు నివేదించామని గుర్తు చేశారు.

## గంజాయి అక్రమ రవాణా అరికట్టాలి

(మొదటి పేజీ నుంచి)

ఎస్సై సూర్యనారాయణ లు పూల మొక్కలను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ జట్టీ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని మరియు రికార్డుల ను క్షుణ్ణం గా పరిశీలించారు. 2022, 2023, 2024 మూడు సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న కేసులను మరియు వాటి ప్రస్తుత దర్యాప్తు స్థాయి ని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు, గంజాయి కేసులో పురోగతి, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్ ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లు, స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్ కు సంబంధించిన రికార్డ్స్ మరియు ఇతర రికార్డులను క్షుణ్ణంగా రేంజ్ డీ ఐ జి పరిశీలించారు. కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి, సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేసి, వీలైనంత తొందరగా చార్జి షీట్ ఫైల్ చేయాలనీ ఆదేశించారు.కేసు లలో కోర్టు లలో ట్రయిల్ త్వరితగతిన పూర్తి చేసి, ముద్దాయిలకు శిక్ష పడేటట్లు ఉండేందుకు సూచనలు చేశారు.గంజాయి అక్రమ రవాణాను అరికట్టి, తప్పించుకుని తిరుగుతున్న నిందితులను తక్షణమే అరెస్టులు చేయాలనీ రేంజ్ డీఐజి గంజాయి కేసుల్లో కింగ్ పిన్ లను అరెస్టు చేసే విధంగా నిర్దేశించారు. గంజాయి అక్రమ రవాణా చేసే, ఆక్రమంగా ఆస్తులు కూడబెట్టిన వారి జాబితా ని తయారు చేసి, సదరు ఆస్తులను, చట్ట ప్రకారం జప్తు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి కేసులో అరెస్ట్ అయిన ప్రతి ముద్దాయి పైన సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి, వారి ప్రవర్తనను క్షుణ్ణంగా పరిశీలించి,మరలా నేరం చేసిన వ్యక్తుల పై కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని రేంజ్ డీ ఐ జి గోపీనాథ్ జట్టి ఉత్తర్వులు జారీ చేసారు. మత్తు పదార్థాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వాట్స్ అప్ గ్రూప్ ద్వారా కూడా వారికి సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా రోడ్డు భద్రతా నియమాల పై ప్రజలకు అవగాహన కల్పించి వాహన తనిఖీలు నిర్వహించాలని, నాటు సారా తయారీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ (డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్) ఎక్కువగా నమోదు చేయాలని ఆయన సూచించారు.

**ప్రతి మహిళకు భద్రతకల్పించాలి:-**

మహిళల భద్రతకు పెద్దపీటవేస్తూ, వారి రక్షణకై మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మహిళకు భద్రత కల్పించేందుకు అండగా పోలీస్ శాఖ ఉందని భరోసా ని వారికి కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించి గ్రామస్థాయిలో ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నుండి జాగ్రత్త గా ఉండుటకు, ప్రజలు వారి తాలూకా బ్యాంక్ అక్కౌంట్స్ సురక్షిత గా ఉంచుకొనుటకు, అదేవిధంగా ఆర్థిక మోసానికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేసారు.

**పోలీసులతో ముఖాముఖి...**

అనంతరం పోలీస్ సిబ్బందితో ముచ్చటిస్తూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధత, క్రమశిక్షణతో ఉద్యోగ నిర్వహణ విధులు నిర్వహించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, గ్రామాలలో జరుగుతున్న నేరాలు మరియు అనుమానిత వ్యక్తుల కదలికలను నిరంతరం గమనించాలని సూచనలు చేశారు. ఈ తనిఖీ లో రేంజ్ డీఐజీ తో పాటు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, డీఎస్పీ కె.ప్రమోద్, పాడేరు ఇన్స్పెక్టర్ డి. దీనబంధు, ఎస్సై ఎ.సూర్యనారాయణ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం రేంజ్ డీఐజీ పాడేరు లో గల ఏఎన్ఎస్ఎఫ్ ఆఫీస్ ను సందర్శించి ఏఎన్ఎస్ఎఫ్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. కూంబింగ్ ఆపరేషన్స్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు చేశారు.

అనంతరం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి జీకేవీధి పోలీసు స్టేషన్ ని సందర్శించి అక్కడ గల సివిల్ పోలీసులతో,సిఆర్ పిఎఫ్ సిబ్బంది తో సమావేశం నిర్వహించి కూంబింగ్ ఆపరేషన్స్ లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డీఐజీ డీ ఐ జి పలు సూచనలు చేసారు.

## వైభవంగా సింహాద్రి నాధుని స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారికి శాస్త్రోక్తముగా 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిగింది. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపము లో వేదికపై అధిష్ఠింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

## 7వ వార్డులో ప్రభుత్వ కార్యాలయాలలో చిత్రపటాలు ఏర్పాటు

### ఎమ్మెల్యే గంటా తనయుడు రవితేజ



మధురవాడ, డిసెంబర్, 19, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ 7వ వార్డు లో పర్యటన చేసినప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటాలు లేవని తెలుసుకున్నారు. వెంటనే యువ నాయకులు గంట రవితేజ నాగోతి శివాజీ కి 7వ వార్డు లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వారి ఆదేశాల మేరకు 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆదేశాల మేరకు గురువారం సుబేర్ శర్మ కాలనీ ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలల్లో భారతదేశపు మిస్సైల మ్యాన్ గా పేరు పొందిన ఏపీజే అబ్దుల్ కలాం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అలాగే ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలను నాగోతి శివాజీ తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఏపీజే ఎరోస్పేస్ ఇంజనీరింగ్ పనిచేసిన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ వాహన సాంకేతిక అభివృద్ధికి కృషి చేశారు. కలాం ఎప్పుడు ప్రజల వ్యక్తిగా మెలిగారు ప్రజలు కలాంను ఆదరించారు. అలాంటి గొప్ప మహనీయుల్లైన అబ్దుల్ కలాం ఆశయాలను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకొని ఆయన్ని ఆదర్శ మార్గంగా తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పెంకి శంకర్, వైస్ చైర్మన్ లావణ్య జనసేన అభిమాని మజ్జి విజయకుమార్ హేమ రమణ, తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ద్రోణంరాజు సత్యనారాయణ జయంతి వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ద్రోణంరాజు సత్యనారాయణ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. స్థానిక సిరిపురం జంక్షన్ ద్రోణంరాజు సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ద్రోణంరాజు సత్యనారాయణ కాంగ్రెస్ వాదని ఆయన పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ఉత్తరాంధ్ర ప్రజలకు అందించారని ఆమె పేర్కొన్నారు. వుడా చైర్మన్ గా ఎంవీపీ కాలనీ నిర్మాణం చేసారని, శాసనసభ్యునిగా, పార్లమెంట్ మరియు రాజ్యసభ సభ్యునిగా సేవలందించి చరిత్రలో చెరగని ముద్ర వేశారని, ఆయన ఆశయాలతో తామంతా ముందుకు సాగుతామని ప్రియాంక అన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిరిడి భగత్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ద్రోణంరాజు సత్యనారాయణను ప్రజలు ఉత్తరాంధ్ర టైగర్ గా పిలుచుకునే వారానికి ఆయన ఉత్తరాంధ్రలో ఎందరో కార్యకర్తలు, నాయకులను తయారు చేసారని, ఆయన చూపిన దారిలో తామంతా నడుస్తామని తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కే.వి సూర్యనారాయణ,28 వ వార్డ్ ప్రెసిడెంట్ గుర్రం కనకరాజు,సీనియర్ నాయకులు సోడాదశి సుధాకర్,కస్తూరి వెంకట్రావు,అప్పారావు, మహిళా నాయకురాలు కాండవ గాయత్రి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి,జోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో యూపిఎస్ సి - సివిల్ సర్వీసెస్ పై అవగహన సదస్సు

మాధవదార, డిసెంబర్, 19, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - సివిల్ సర్వీసెస్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా మేజర్ ఎస్.పి ఎస్. ఒబెరాయ్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో యూపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లో సివిల్ సర్వీస్ పరీక్ష అత్యున్నతమైనది. ఈ పరీక్ష ద్వారా జిల్లా పరిపాలనాధికారిగా, రాష్ట్రానికి ప్రధాన అధికారికగా కూడా అవ్వొచ్చు అని తెలియజేసారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునే వారందరూ ఐ.ఎ.ఎస్ అవ్వాలని భావిస్తుంటారు అని అందుకు సన్నద్ధం అవుతుంటారు అని అయితే, యూపీఎస్సీ పరీక్ష రాస్తే ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లు అయిపోవచ్చు అని చాలామంది భావిస్తుంటారు. కానీ, యూపీ ఎస్సీ పరీక్ష ఒక్క ఐ.ఎ.ఎస్ కోసమే కాదు,చాలా విభాగాలకు సంబంధించి అధికారుల నియామకానికి సంబంధించినది కూడా అని ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఎఫ్.ఎస్,ఐ.ఆర్.ఎస్. వంటి పోస్టులకు కూడా యూపీఎస్సీనే పరీక్ష నిర్వహిస్తోంది. అయితే, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తరువాత వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఎఫ్.ఎస్,ఐ.ఆర్.ఎస్ పోస్టులను కేటాయిస్తారు అని తెలియజేసారు. ఏ. పి. పి. ఎస్. సి కి సంబంధించి గ్రూప్ -1, గ్రూప్ -2, విభాగలకు సంబందించిన విషయాలను తెలియజేశారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ యూనియన్ పబ్లిక్ సర్వీ కమిషన్ - సివిల్ సర్వీసెస్ ఎంతో అత్యున్నత స్థానాలని అందిస్తున్నదని ఇందులో చేరిన వారికీ అత్యంత గౌరవం స్థానాలు దక్కుతాయని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మేజర్ ఎస్.పి ఎస్. ఒబెరాయ్ కి ధన్యవాదములు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వి. రామమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు వల్ల విద్యార్థులు సక్రమమైన బాట వేసుకోగలుగుతారని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యఅతిధి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ప్లేసెమెంట్ ఆఫీసర్స్ మరియు విభాగధిపతుల పర్యవేక్షణలో నిర్వహించారు.

## భూముల మార్కెట్ విలువలు పెంపు కసరత్తు పూర్తి

### నేడు ప్రతిపాదిత ధరలు ప్రదర్శన - అభ్యంతరాలకు అవకాశం

ఆనందపురం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల మార్కెట్ విలువలు పెంపుపై అధికారులు చేసిన కసరత్తు పూర్తి అయింది. ఈ మేరకు కొత్తగా ప్రతిపాదించిన భూముల ధరల వివరాలతో కూడిన డ్రాఫ్ట్ ను శుక్రవారం సబ్ రిజస్ట్రార్ కార్యాలయాలతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వెబ్ సైట్లో కూడా పరిశీలన నిమిత్తం ఉంచనున్నారు. ఈ మేరకు సవరించిన ధరలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 24 వరకు ప్రజలు తెలియ జేయవచ్చు. అనంతరం ఈనెల 27న సవరించిన మార్కెట్ ధరల నివేదికను ప్రభుత్వానికి నివేదించి వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలు జరపడానికి నిర్ణయించారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఉన్న మార్కెట్ ధరలకు ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో జరుగుతున్న లావాదేవీల ధరలకు చాలా చోట్ల పొంతన లేకుండా ఉంది. దీంతో పలు చోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా మరికొన్న చోట్ల సాధారణ వ్యక్తులకు ప్రభుత్వ రుసుములు చెల్లింపు భారంగా మారింది. గతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడ వాస్తవంగా ఉన్న బహిరంగ మార్కెట్ విలువలను పరిగణలోకి తీసుకోకుండా మార్కెట్ విలువలను రూపొందించారని పలు ఆరోపణలు ఉన్నాయి. దీంతో రెవెన్యూ గ్రామ మంతటికీ ఒకే ధరను నిర్ణయించడం వలన రహదారులకి ఆనుకొని ఉన్న భూములకు, వ్యాపార రంగానికి పనికొచ్చే భూములకు, వ్యవసాయం చేసుకునే భూములకు, వ్యవసాయేతర భూములకు ఒకే ధర ఉంది. అలాగే లేఅవుట్ల విషయంలో కూడా చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. దీనివలన భూముల మార్కెట్ విలువలు లెక్కించడంలో సమతుల్యత దెబ్బతినడంతో కక్షిదారులు వ్యవసాయేతర భూములకు, వ్యవసాయ భూములకు ఒకేలాంటి రుసుములను చెల్లించవలసి వస్తోంది. దీని వలన వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన రైతులకు రుసుముల చెల్లింపు భారంగా మారిందని అంటున్నారు. ప్రస్తుతం మాత్రం క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవంగా బహిరంగ మార్కెట్లో ఉన్న విలువలను పరిగణలో తీసుకొని మార్కెట్ విలువలను నిర్ణయించామని అధికారులు అంటున్నారు. అది ఎంతవరకు వాస్తవరూపం దాలుస్తుందో చూడవలసి ఉంది. కాగా ఆనందపురం సబ్ రిజస్ట్రార్ కార్యాలయం పరిధిలోని వేములవలస, వెల్లంకి, పెద్దిపాలెం, ఆనందపురం, గంభీరం, లొడగల వానిపాలెం, బంటుబిల్లి వారికల్లాలు గ్రామాలలో గల వ్యవసాయ భూములు చాలా వరకు నివేశన స్థలాలుగా మారిపోయాయి. దీంతో ఆ గ్రామాలలో సెంట్లు విలువ, చదరపు గజం విలువ బాగా పెరిగే అవకాశం ఉంది. అలాగే మిగతా గ్రామాలలో కూడా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువలు పై గరిష్టంగా 15 శాతం వరకు మార్కెట్ విలువలు పెరిగే అవకాశం ఉంది. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం మంద గమనంలో ఉన్న ఈ దశలో భూముల మార్కెట్ విలువలను పెంచడం వలన దాని ప్రభావం క్రయ విక్రయాలపై పడే అవకాశం ఉందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మిందిలో ప్రభుత్వ ఇసుక సరఫరా కేంద్రం ప్రారంభం

### టన్నుకు వెయ్యి రూపాయలు చెల్లించి నేరుగా ఇసుకను పొందవచ్చును

### గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు





గాజువాక, డిసెంబర్, 19, ప్రభాతవార్త

టన్నుకు1000 రూపాయలు చెల్లించి నేరుగా మిందిలోని ప్రభుత్వ ఇసుక సరఫరా కేంద్రం నుంచి ఇసుకను పొందవచ్చునని ఏపీ టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గంలోని జీవీఎంసీ 68 వ వార్డు పరిధి మింది సమీపంలో ప్రభుత్వ ఇసుక డిపోను రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న పల్లాశ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తోవలేకుండా ఇసుకను సరఫరా జరుగుతుందని అన్నారు. ఇసుక పంపిణీ విధానంలో అవకతవకలు జరిగిందని తెలిస్తే తక్షణమే తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎం ఆర్ ఓ తోట శ్రీవల్లి, గాజువాక సీఐ పార్థసారథి ఆర్.ఐ, వీఆర్వోలు, ఇసుక డిపో నిర్వాహకుడు నాగేందర్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే ద్రోణం రాజు సత్యనారాయణ జయంతి వేడుకలు

పెందుర్తి, డిసెంబర్, 19, ప్రభాతవార్తం



కాంగ్రెస్ నాయకుడు, స్వర్గీయ ద్రోణం రాజు సత్యనారాయణ జయంతి వేడుకలు విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సమీపంలో చిన్నముసిడివాడ గ్రామంలో ఉన్న ద్రోణం రాజు నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు అత్యంత ఘనంగా జరిపించారు. పెందుర్తి మండలం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్క రామునాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్క రామునాయుడు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు రాజకీయంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారంటే.... అందులో మొదటి వ్యక్తి ఒక్క ద్రోణం రాజు సత్యనారాయణ అని కొనియాడారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించడంలో ద్రోణం రాజు చురుకైన పాత్ర పోషించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముమ్మన మహాలక్ష్మి నాయుడు, రాపర్తి వాసు, ముమ్మన కనకారావు, కిలపర్తి చెల్లెమ్మ, అక్కిరెడ్డి రామారావు, ముచ్చకర్ల కిషోర్ మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## సౌత్ జోన్ ఫుట్‌బాల్ పోటీలకు గీతం జట్టు




విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో ఎఐయు ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుంచి దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల మధ్య జరిగే సౌత్‌జోన్ ఫుట్‌బాల్ (పురుషుల) పోటీలలో పాల్గొనే గీతం విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్&యు విజయకుమార్ తెలిపారు. గీతం జట్టులో పి సృజన ఎ అరవిందరాజ్ ఎమ్ రిజర్డ్ , కె జనార్ధన్ , వి వెంకటరామ్, అబినవ్, అభితేజ్‌కుమార్, ఇ దేవిడ్ ఉజోమ, జ నిక్షిత్‌రెడ్డి, కుమార్ అర్మన్, రాహుల్‌సింగ్ వి రఘురామాన్, షెహనవాజ్, టి దివ్యాన్సు ఎ అఖిల్‌కుమార్ బి డేనియల్ ఆర్ వెంకటరమణ, సిహెచ్ సాయికుమార్, ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. గీతం జట్టు మేనేజర్ గా జియాద్ కోచ్‌గా ఎమ్ రాజ్‌కుమార్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

## అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ లో ఇండక్షన్ మీట్

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ లో గురువారం ఇండక్షన్ మీట్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి ఫార్మసీ, ఫార్మా, ఎంఫార్మెసిలలో కొత్తగా చేరిన విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బీ.వి.రాజు ఈ సందర్భంగా ఫ్యాకల్టీ ని విద్యార్థులకు పరిచయం చేశారు. అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ అవంతి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కాలేజీ విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ, తల్లిదండ్రులు పర్యవేక్షణ కలిగిన విద్యాసంస్థగా గుర్తింపు పొందిందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్స్ తయారీలో, ఫార్మసిస్టుల పాత్ర గురించి ఆయన వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ మాట్లాడుతూ నెక్ ఏ ప్లస్ ప్లస్ గుర్తింపు పొందిన కాలేజీలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి నీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ విద్యార్థులకు నాణ్యమైన విద్యా పరిశోధన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.ఉమాశంకర్, హెచ్.ఓ.డి లు పాల్గొన్నారు.

## రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

ఆరిలోవ, డిసెంబర్, 19, ప్రభాతవార్త

రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ వైద్య నిపుణులు బృందం ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సహకారంతో కేవలం 33 వారాల నెలలో నిండిన కవల శిశువులను కాపాడే శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. కేవలం 1.5 కిలోల బరువు ఉన్న శిశువుకు పుట్టుకతో వచ్చే గ్లాకోమా తీవ్రమైన గుండె పరిస్థితిని గుర్తించారు. 14 రోజుల వయస్సులో, శిశువుకు పిడిఏ లిగేషన్ కార్డియాక్ సర్జరీ జరిగింది. ఈ సున్నితమైన ప్రక్రియ పుట్టిన తర్వాత నిర్వహించారు. పీడియాట్రిక్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ చోహన్ అభినవ్ సింగ్ రెయిన్బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్స్టిట్యూట్ ఇస్ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఎల్ వి ప్రసాద్ వైద్యులు డాక్టర్ దివ్య దంగేటి, డాక్టర్ శివాని కొడాలి 24 గంటల్లో శిశువుకు రెండు కళ్ళకు గ్లాకోమా శస్త్ర చికిత్స నిర్వహించి శాశ్వత అంధత్వాన్ని నివారించడంలో సహాయపడ్డారు. తమ బిడ్డ క్లిష్ట పరిస్థితులను నైపుణ్యంగా ఎదుర్కొని త్వరితంగా నిర్ణయాలు తీసుకొని బిడ్డలా జీవితాలను కాపాడినందుకు తల్లితండ్రులు అమితానందం పొంది వైద్య బృందాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సదుపాయాలు లేక ఇబ్బందులు పడిన దివ్యాంగులు.



పద్మనాభం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి.బి.ఐ.బ్యాంకు సహాయంతో నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల అసెస్మెంట్ శిబిరానికి హాజరైన దివ్యాంగులకు సదుపాయాలు కల్పించడంలో అధికారులు, అధికార పార్టీ నాయకులు విఫలమయ్యారు. దీంతో దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడ్డారు.మండల అధికారులు ముందుగా సరైన సమాచారం ఇవ్వకపోవడంతో దివ్యాంగులు కొన్ని ధృవపత్రాలు తీసుకురాలేకపోయారు. దీంతో వారు ఇళ్లకు తిరిగి వెళ్లిరావడానికి నానా అవస్థలు పడ్డారు.అలాగే శిబిరంలో కౌంటర్లను అందుబాటులో పెట్టకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం దివ్యాంగులకు భోజనం సదుపాయంను కూడా ఏర్పాటు చేయకపోవడంతో అర్ధాకలితో ఇంటిముఖం పట్టారు.ఉపకరణాలు అవసరమైన సుమారు నూట ఏభై మంది దివ్యాంగుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ శిబిరంను సందర్శించిన ఎంపీపీ కె.రాంబాబు అరకొర సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత శిబిరానికి మాజీ జెడ్పీటీసీ దామోదరరావు తప్ప కూటమి నాయకులు హాజరుకాకపోవడం శోచనీయం. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏ.డి.మాధవి,వైస్.ఎంపీపీ. రాజేశ్వరి,హెచ్.ఎం. సన్యాసిరావు పాల్గొన్నారు.

## ఐటీడీసీ లోగో ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న

### - అంతర్జాతీయ సంప్రదాయ నృత్య సమ్మేళనం

జగదాంబ, డిసెంబర్, 19, ప్రభాతవార్త




కూచిపూడి నాట్య పతాక ఆవిష్కరణ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో 27,28,29 తేదీలలో జరుగనున్న ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డ్యాన్స్ కాంగ్రెస్(ఐటీడీసీ) లోగో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం నర్సీపట్నంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఐటీడీసీ వ్యవస్థాపకులు, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్), రైటర్స్ అకాడెమీ ఛైర్మన్, ఐటీడీసీ ముఖ్య సలహాదారు వి.వి. రమణ మూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో ఈ మూడు రోజుల ఇంటర్నేషనల్ డ్యాన్స్ కాంగ్రెస్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో రోజు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసే మహా బృంద నృత్యంలో పాల్గొనే కళాకారుల్ని అభినందించడానికి, నిర్వాహకుల తరపున ఆయా అవార్డులు బహూకరించడానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు అంగీకరించారు. భావి తరాలకు సంప్రదాయ నృత్యాల ఔన్నత్యాన్ని చాటిచెప్పే సమున్నతమైన ఈ తరహా ఉత్సవాలు సాంస్కృతి సేతువులుగా స్పీకర్ అభివర్ణించారు. భారత దేశం నలు చెరగుల నుంచి, ఇంగ్లండ్, దుబాయి, శ్రీలంక వంటి ఇతర దేశాల నుంచి సుప్రసిద్ధ సంప్రదాయ నృత్య కళాకారులు ఈ కార్యక్రమంల పాల్గొననున్నారు. నృత్య పోటీ ప్రదర్శనలు, పేపర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, వర్కుషాపులు, బహుమతి ప్రదానాలు వంటి భిన్నమైన అంశాలు ఈ మూడు రోజుల ఉత్సవంలో చోటు చేసుకోనున్నాయి. మూడు రోజుల ఉత్సవం ముగింపు సందర్భంగా వుడాపార్కుకు ఆనుకొని ఉన్న ఎంజీఎం పార్కులో 1500 మంది పైచిలుకు నాట్య కళాకారులచే ఏర్పాటు చేసే భారీ వేదికపై బ్రహ్మాంజలి మహా బృంద నృత్య ప్రదర్శన కార్యక్రమానికి తలమానికంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## యూనికోడ్ ట్రాన్స్ఫర్మేషన్ ఫార్మాట్ రూపకల్పన

పెందుర్తి, డిసెంబర్, 19, ప్రభాతవార్త



పదవ తరగతి విద్యార్థుల కొరకు యుటిఎఫ్ రూపొందించి డీఈవో శ్రీ ఎన్ ప్రేమ్ కుమార్ చేత ఆవిష్కరించబడినది, పదవ తరగతి మోడల్ పేపర్ ఈరోజు జడ్పీ హైస్కూల్ శాంతి నగరం నందు గణితం ఉపాధ్యాయిని అయిన శ్రీమతి పి ఎస్ ఎల్ దేవి ఆర్థిక సహాయంతో పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉప్పులూరి శ్రీవాణి చేతుల మీదుగా అందజేశారు. అలాగే వందరోజుల ప్రణాళికలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ లో పోషకాలతో కూడిన అల్పాహారాన్ని విద్యార్థులకు శ్రీమతి పిఎస్ఎల్ దేవి, (గణితం) శ్రీమతి పి. శోభారాణి ( గణితం), శ్రీమతి ఎం. వై. సీతా వరలక్ష్మి (భౌతిక శాస్త్రం) మరియు శ్రీ ఇ.పి. కెనడి (జీవశాస్త్రం) వారి ఆర్థిక సహాయంతో పిల్లలకు అందజేయుచున్నారు.

## జి ఓ 301 ద్వారా గాజువాక భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

### -రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక, డిసెంబర్, 19, ప్రభాతవార్త

జి ఓ 301 ద్వారా గాజువాక భూ సమస్యకు శాశ్వత పరిస్కారానికి కృషి చేస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 67వ వార్డ్ కొత్త గాజువాక హైస్కూలు ప్రాంగణంలో గురువారం మండల తహశీల్దార్ శ్రీవల్లి అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో ముఖ్య అతిథిగా పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. గతంలో తీసుకొచ్చిన జీవోలకి,తెదేపా హయాంలో తెచ్చిన జీవోలకి గల వ్యత్యాసాన్ని వివరించారు. 301 ద్వారా 6000 మందికిలబ్ధిదారులకు అన్ని విధాలా ప్రయోజనం చేకూరుతుంది దరఖాస్తు చేసుకొని పట్టారని వారికి అతి త్వరలోనే 301 జీవో రీ ఓపెన్ చేసి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిజిస్ట్రేషన్ కు301 పట్టానే ప్రమాణికమని ఆయన స్పష్టం చేశారు. ఎం ఆర్ ఓ తోట శ్రీవల్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,బిఎన్ పాత్రుడు ఉరుకూటి చందు,గాజువాక మండల రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## గీతంలో ప్రముఖ శాస్త్రవేత్త ప్రదీప్ ప్రసంగం

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



ప్రముఖ రసాయన శాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఐఐటి చెన్నై సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ టి ప్రదీప్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. దాదాపు 100కు పైగా ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు పొందిన డాక్టర్ ప్రదీప్ త్రాగు నీటి జలాలను శుద్ధి చేసే పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పంటలలో వినియెఅగించే క్రిమ సంహరకాలను దిగుబడి అనంతరం తొలగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించారు. దాదాపు 550కి పైగా పరిశోధన పత్రాలను వెలువరించిన డాక్టర్ ప్రదీప్ శాంతి స్వరూప్ భట్నాగర్ వంటి ప్రతిష్టాత్మక అవార్డుతో పాటు బిఎమ్‌బిర్ల సైన్స్‌ప్రైజ్ చేసి బోస్ నేషనల్ ఫెలోషిప్‌ఇండియా నానోటెక్ ఇన్నోవేషన్ అవార్డులను సహితం అందుకున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తరుపున గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ తదితరులు డాక్టర్ ప్రదీప్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛమైన త్రాగు నీటి జలాలను అందించడానికి నూతన పదార్ధ విజ్ఞానం ఆధారంగా తాను రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానం గురించి పరిశోధకులకు వివరించారు. అనంతరం స్కూల్ ఆఫ్ సైన్స్ పరిశోధకులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్‌దాస్ గీతం విశిష్ట ప్రొఫెసర్ మూర్తి ప్రయెఅగ శాలల అధిపతి ప్రొఫెసర్ బివిఆర్ టాటా గీతం ఫ్యాకల్టీ దవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ జివిఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ పాయింట్ వివో ఎక్స్ 200సిరీస్ మొబైల్ లాంచింగ్



విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

వివో ఎక్స్ 200సిరీస్ మెఉబైల్ లాంచింగ్ సెల్ పాయింట్ లో గురువారం జరిగింది. వివో ఎక్స్ 200సిరీస్ మెఉబైల్ ఘనంగా లాంచ్ అయ్యింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియెఆజకవర్గం ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు), దక్షిణ నియెఆజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సెల్ పాయింట్ చైర్మన్ మెఆహన్‌ప్రసాద్ పాండే ఎండి, బాలాజీ పాండ వివో సభ్యులు ఎస్ బి బి సతీష్‌కుమార్ ఎస్ కె ఆజాద్ ఆర్‌సియం నాగవంశీకృష్ణ ఆర్ ఎం పి సూర్యరావు, ఏ ఎస్ ఎం వివో సభ్యులు పాల్గొన్నారు. ఈ ఫోను ప్రత్యేకతలు భారతదేశము తొలి 200 ఎంపీ జెడ్ ఈ ఐ ఎస్ ఎస్ అప్పు టెలిఫోన్ ఫోటో కెమెరా ఇండియా ఫస్ట్ సిమి సాలిడ్ స్టేట్ బ్యాటరీ ఎక్స్ 200 సిరీష్ జెడ్ ఈ ఐ ఎస్ ఎస్ మాస్టర్ కలర్ డిస్ప్లే విత్ కవర్డ్ క్యూర్ ఐ ప్రొటెక్షన్ డిస్ప్లే వున్నాయన్నారు.




**టిడిపి కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన గండి బాబ్జి**

- వార్త 6లో..



# వ్యవసాయంపై.. ప్రతి ఒక్కరూ.. దృష్టిసారించాలి

## రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం డిసెంబర్, 19, ప్రభాతవార్త**

గురువారం నాతవరం మండలంలోని మర్రిపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు ను ఆయన ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయంతో పండించిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 16వందల కోట్లు డబ్బులు ఎగొట్టిందని అన్నారు. ఆ సొమ్మును రైతులకు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెల్లించిందన్నారు. గత ప్రభుత్వంలో నాతవరంలో ధాన్యం చోడవరం వెళ్లి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు భిన్నంగా ఏ మండలంలో పండించిన ధాన్యాన్ని ఆ మండలంలోనే అమ్ముకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. నాతవరం మండలంలో ఎనిమిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా ప్లాట్ బుక్ చేసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం ఇచ్చిన 48 గంటల్లోనే ధాన్యం తాలుకా సొమ్ము ప్రభుత్వం రైతు ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. అలాగే ప్రతీ ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. తాండవ జలాశయ చైర్మన్ గా కరక సత్యనారాయణను నియమించామని ప్రకటించారు. రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. అలాగే పోలవరం కాలువ నుంచి తాండవ జలాశయం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తెచ్చేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సముచిత వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మోహన్ రావు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపిపిలు పారుపల్లి కొండబాబు, సింగంపల్లి సన్యాసిదేముడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీర సూరి చంద్ర, బిజెపి మండల నాయకులు త్రినాథ్, వ్యవసాయాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర ఎన్నికల జాబితా పరిశీలకులు ప్రవీణ్ కుమార్



**విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త**

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తప్పులు జరగకుండా చూసుకోవాలని రాష్ట్ర ఎన్నికల జాబితా పరిశీలకులు, మైన్స్ అండ్ మీద జియాలజీ కమిషనర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా ఉన్న జనాభాకు, ఓటర్లకు మధ్యనున్న వ్యత్యాసానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలన్నారు. గరువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఓటరు జాబితా సంక్షిప్త సవరణ -2025 ప్రక్రియపై సమీక్షించారు. పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఉన్నత స్థాయి అధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు సరైన సమాచార మార్పిడి ఉండాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుంటూ వెళ్లాలని, వారి సలహాలను, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. తాజాగా అక్టోబర్ 29న ప్రచురించిన డ్రాఫ్ట్ ప్రకారం జిల్లాలో 20,14,236 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జెండర్ రేషియో 1027 ఉండగా,
జీపీ రేషియో 752 ఉందని వివరించారు.
అక్టోబర్ 29వ తేదీ తర్వాత 4,275

మిగిలింది 6లో..



# గంజాయి అక్రమ రవాణా అరికట్టాలి

## గంజాయి రవాణా చేసి తప్పించుకు తిరుగు తున్న నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి: పాడేరు పోలీస్ స్టేషన్

## వార్షిక తనిఖీల్లో విశాఖ రేంజ్ డీ ఐ జి గోపీనాథ్ జట్టి

**పాడేరు, డిసెంబర్, 19, ప్రభాతవార్త**

విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి వార్షిక తనిఖీల్లో భాగంగా పాడేరు పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించి తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తో కలిసి పాడేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. డీఐజీ కి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ,పాడేరు సబ్ డివిజన్ డీఎస్పీ కె.ప్రమోద్, పాడేరు పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. దీనబందు,

వివరాలు 6లో..

# జమిలి ఎన్నికల బిల్లు కమిటీలో అనకాపల్లి ఎంపీకు చోటు

**జేపీసి లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ పేరును ప్రకటించిన కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్ రాం మేఘ్వాల్.**



అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాత వార్త : దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణల బిల్లుపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ( జేపీసి ) లో ఆంధ్రప్రదేశ్ నుండి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గారిని నియమించినట్లు గా బుధవారం రాత్రి లోక్ సభ సచివాలయం వెల్లడించింది. ఈ కమిటీలో ఉభయసభలకు చెందిన 31 మంది సభ్యులు ఉంటారు. లోక్ సభకు చెందిన 21 మంది సభ్యుల పేర్లను బుధవారం న్యాయశాఖమంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ ప్రకటించారు. లోక్ సభ లో ఆంధ్రప్రదేశ్ నుండి సీఎం రమేశ్ తో పాటు జీఎం హరీశ్ బాలయోగి, వల్లభనేని బాలశౌరి కమిటీ లో ఉన్నారు. రాజ్యసభ నుంచి పది మంది సభ్యులు ఉన్న నేపథ్యంలో వారి పేర్లను గురువారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# జనవరి 4న విశాఖలో నావికాదళ విన్యాసాలు




## ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## కార్యక్రమానికి హాజరుకానున్న కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త**

ఏటా డిసెంబర్ 4న జరిగే నేవీ డేను ఈ సంవత్సరం విశాఖలో కాకుండా ఒరిస్సా తీరంలో జరిగిన సంఘటన తెలిసిందే . తూర్పునౌకాదళ ప్రధాన కేంద్రంగా ఉన్న విశాఖలో నేవీ డే నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందువలన జనవరి 4వ తేదీన విశాఖ వేదికగా నావికాదళ విన్యాసాలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం కలెక్టరేట్ లో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు.భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధాన వేదిక సమీపంలో గ్రీన్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందీ రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయం కల్పించాలని, వేడుకలను సౌకర్యవంతంగా వీక్షించేలా ఎక్కడికక్కడ ఎల్.ఈ.డి. స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. జనవరి 4 సాయంత్రం ఆర్.కె. బీచ్ ప్రాంతంలో ఓపీ డెమో జరుగుతుందని, వాటితో పాటు లేజర్ షో, డ్రోన్ షో, నౌకల పైనుంచి విన్యాసాలు కూడా ఉంటాయని నేవీ అధికారులు పేర్కొన్నారు.
జనవరి 02వ తేదీన ఫుల్ రిహార్సల్స్

వివరాలు 6లో..





# 'యూనియన్ నారీ శక్తి' పథకంపై అవగాహన సదస్సు

మిగతా 6 లో.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ టీమ్

ఎటపాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త



నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ టీమ్ సభ్యులు డాక్టర్ రమేష్ బాబు, ట్రైబల్ ప్రోగ్రాం ఆఫీసర్, కన్సల్టెంట్ రాజ్ కిరణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వాటిలోని వసతులు పరిశీలించారు. అలానే అన్ని రికార్డులు కూడా పరిశీలించారు. అనంతరం వారు స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి అర్.బి.ఎస్. కె.కార్యక్రమం స్క్రీనింగ్‌ని క్రాస్ చెకింగ్ చేశారు. నెల్లి పాక గ్రామ సందర్శనలో అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాదుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విష్ణు ప్రియ, పి.హెచ్.ఎన్. అరుంధతి, పి.హెచ్.సి. సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రింతాడలో రెవెన్యూ సదస్సు

గూడెంకొత్తవీధి డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలో పట్టాదారులు విక్రయించుకున్న భూములకు రిజిస్ట్రేషన్లు పక్కాగా జరిపిస్తామని తాసిల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. గురువారం రింతాడ పంచాయితీ గ్రామ సచి వాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయన హాజ రై మాట్లాడుతూ భూమి రిజిస్ట్రేషన్ అనేది రిజిస్ట్రేషన్ చట్టం 1908 సెక్షన్ 17 ప్రకారం నిర్వహిం చబడుతుందన్నారు. మండలంలో సాగు భూముల అమ్మకం, కొనుగోలు జరిగినా రిజిస్ట్రేషన్ తప్పనిసరి గా చేయించుకోవాలని అన్నారు. దీనివల్ల ప్రభుత్వ రికార్డుల్లో భూమి కొనుగోలు దారు పేరు నమోదు అయి ఆభూమికి అధికారిక యజమాని అయ్యేందుకు వీలుందని తెలిపారు. భూమి కొనుగోలు చేసే సమ యంలో తెల్ల కాగితంలో కాకుండా స్టాంపు దస్తావేజులపై గ్రామస్తుల సమక్షంలో ఇరు అంగీకారాలతో రాయించుకుంటే ఆ పత్రాలు భూమి రిజిస్ట్రేషన్ కు పరిగణింపబడతాయన్నారు. పంచాయతీలో రెవెన్యూ గ్రామాల నుండి రెవెన్యూ సదస్సుకు వచ్చిన రైతులకు భూమి రిజిస్ట్రేషన్ గురించి క్షుణ్ణంగా వివరించారు. భూ సమస్యలపై పట్టాదారుల నుండి అర్జీల స్వీకరించారు. భూమి రిజిస్ట్రేషన్ పద్ధతి గురించి అర్థమయ్యే రీతిలో ఉపన్యాసించిన తహసీల్దార్‌ను తెదేపా, వైసీపీ, సిపిఎం పార్టీ నాయకులు అభినందించారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ దుమ్మంతి సత్యనారాయణ, ఆర్ఐ మహదేవ్, సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య పడాల్, మండల సర్వేయర్ శ్రీను, వీఆర్వో సురకత్తి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరున అరకు ఉత్సవం..

పాడేరు,డిసెంబర్19,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెలాఖ రున అరకు ఉత్సవంను నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. అరకు ఉత్సవం ఏర్పాట్లుపై కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గురువారం అధికా రులతో సమావేశం నిర్వహించా రు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల అరకు ఉత్సవాన్ని విజవంతంగా నిర్వ హించడానికి అవసరమైన ప్రణాళి కలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలో సుం దరంగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉత్సవ ప్రాంగణంలో వివిధ స్టాల్స్ పెట్టా లని అన్నారు. మూడు రోజుల ఉత్సవం నిర్వహించడానికి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పా టు చేయాలని అన్నారు. వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మారథాన్, చిత్రలేఖనం, రంగోలి, కార్నివాల్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గులబీల ప్రదర్శన, హాట్ ఎయి ర్ బెలూన్, ఎగ్జిబిషన్ స్టాల్స్, కాఫీ రుచుల పోటీలు, గిరిజన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులకు మంచి అనుభూతి కలిగే విధంగా ఉత్సవం నిర్వహణ ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, అరకు వ్యాలీ తాహశీల్దార్ ఎం.వి.వి.ప్రసాద్, ఎం.పి.డి.ఓ ఎ.లవరాజు, మ్యూజియం మేనేజర్ మురళీ కృష్ణ, జిల్లా టూరిజం అధికారి జి.దాసు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఎంఈఓ-2గా నాగభూషణం

కొయ్యూరు, డిసెంబర్19, ప్రభాతవార్త



మండల విద్యాశాఖ అధికారి-2గా కె.నాగభూషణం నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల విద్యాశాఖాధికారి-1 రాంబాబు సమక్షం లో స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అటుపై ఎంఈఓ-2 గా నాగభూషణం బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని ఎంఈఓ-1 రాంబాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ కి తెలియజేశారు. నూతనంగా ఎంఈఓ 2గా బాధ్యతలు స్వీకరించిన నాగభూషణం మాట్లాడుతూ మండలంలో పాఠశాలల సక్రమ పనితీరు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి ఎంఈఓ-1 రాంబాబుతో కలిసి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

ముంచింగిపుట్టు(రూరల్), డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రెవెన్యూ సదస్సు స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి నంద్ అన్నారు. ఈ మేరకు గురు వారం, సోవ్వా, కొల్లాపుట్టు పం చాయితీలో పనసవలస, కరకావలస గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా రాష్ట్ర ముఖ్య మంత్రి అందించిన సందేశాన్ని ప్రజలకు మండల రెవెన్యూ ఇన్చార్జి తాసిల్దార్ ముసిద్ చదివి వినిపించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్థానిక సర్పంచ్ తో పాటు సంబంధిత అధికారులకు స్వీకరించారు. అదేవిధంగా తహసిల్దార్ ముజీబ్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకు 33 రోజులపాటు ఆయా పంచాయితీల (గ్రామాలకు) నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సుల్లో వచ్చిన అర్జీలను 45 రోజుల్లో పరిష్కరిం చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమ రూపొందిస్తుందన్నారు. ఈ సదస్సుల్లో 11 అర్జీలు మాత్రమే స్వీకరించడం సంతోషకరమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించ డానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. వీఆర్వో పెద్ది రవి, సర్వే యార్ సంజీత, మాజీ సర్పంచ్ జి.సుందర్ రావు, ఉప సర్పంచ్ లక్ష్మణ రాజు, జగబంధు, నాగేశ్వరరావు, సుందర్, గ్రామ పెద్దలు నూకన్న, చిరంజీవి, నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ సింహాచలం, మండల సర్వేయర్ చిరంజీవి, శంకర్, వీఆర్ఓ అనిల్, మధు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదు..

చింతపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అనంతపురం ఎంపీ వాఖ్యలపై గిరిజన నాయకులు ఎందుకు స్పందించడం లేదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు ప్రశ్నించారు. తెదేపాకు చెందిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్ లో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఉన్న బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని డిమాండ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ వాల్మీకులంతా ఒక ప్రాంతంలో ఎస్టీలుగా, మరో ప్రాంతంలో బీసీలుగా ఉన్నారని అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న వాల్మీకులు, రాయలసీమ లాంటి మైదాన ప్రాంతంలో ఉన్న బోయ వాల్మీకులు వేరని, ఎస్టీ వాల్మీకులకు, బోయ వాల్మీకులకు ఎటువంటి సంబంధాలు లేవని, ఆచార వ్యవహారాలలో, సంస్కృతి, సాంప్రదాయాలలో ఎటువంటి సమానత్వం లేదని గతం నుండి ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి చెబుతుందని, బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని 2017లో తెదేపా, 2023లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాయని 2024 సాధారణ ఎన్నికలు ముందు కూడా తెదేపా నేత నారా లోకేష్ బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలుపుతామని వారికి హామీ ఇచ్చారని, ఏ గిరిజనేతర పార్టీ కానీ, ప్రభుత్వం కానీ బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని అనడం లేదు. ఆయా పార్టీలలో ఉన్న గిరిజన జాతికి చెందిన పెద్ద, పెద్ద నాయకులు కూడా మాట్లాడలేదంటే అర్థమేంటని, బోయవాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చాలని ఆయా పార్టీలలో నివసించిన పెద్ద నాయకులు అవకాశం ఉంటుందా అని ప్రశ్నించారు. గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే మాదిగలు ఎస్సీ వాల్మీకి హోదా కావాలని పెద్ద ఎత్తున ర్యాలీ చేసినప్పుడు కూడా నాయకులు స్పందించలేదని రాజకీయ నాయకులు, సంఘ నాయకులు మాట్లాడకపోతే సామాన్య ప్రజానీకం మాట్లాడతారా అని ఆయన ప్రశ్నించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గృహహింస చట్టంపై అవగాహన

అరకులోయ, డిసెంబర్ 18, ప్రభాతవార్త




అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో గురువారం కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నేషనల్ జెండర్ క్యాంపెయిన్ నయి చెత్నా కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్ అధ్యక్షతన గృహహింస చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఒక గొప్ప చట్టం గృహహింస చట్టం అన్నారు. ఈ గృహ హింస చట్టంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. కాగా కార్యక్రమంలో స్థానిక మహిళా పోలీసులు వి.జయలక్ష్మి, జే.పద్మలు పాల్గొని గృహహింస చట్టంపై అవగాహన కల్పిం చారు. 2005 గృహహింస చట్టం గురించి విద్యార్థులకు వివరించి గృహహింసకు గురైన వారి కొరకు హింసను నివారించటం, బాధితులకు రక్షణ కల్పించి జీవితంలో నిలదొక్కుకు నేందుకు సాయపడటం, దోషులను శిక్షించటం వంటి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందని తెలియ పరిచారు. ఎన్‌ఎస్‌ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులందరూ గృహహింస పైన అవగాహన కలిగించుకొని, తెలుసుకున్న విషయాలను గిరి గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి రాజీనామా చేయాలి..

పాడేరు,డిసెంబర్19,ప్రభాతవార్త

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ పార్లమెంట్లో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసినవాఖ్యలు జాతి వ్యతిరేకమైనవిగాను అంబేద్కర్ ను అవమానించే విధంగా ఉన్నాయని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందనీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన పడాల్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకరమైనటువంటి వాక్యాలు చేసినందుకు కేంద్ర హెూం మంత్రిపై చర్యలు తీడుకోకుండా ప్రధానమంత్రి రంగంలోకి దిగి అమిత్ షా ను సమర్థించడం అత్యంత దారుణమని పార్లమెంట్లో హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ 100 మంది 100 సార్లు అంబేద్కర్ ని జపించే కన్నా దేవున్ని ప్రార్థిస్తే 7 సార్లు స్వర్గానికి పోయి రావచ్చని అమిత్ షా చేసిన వాక్యాలు కేవలం అంబేద్కర్ని అవమానించడమే కాదు మత విద్వేషాలు పెంచి ప్రజల్లో ద్వేషాన్ని ప్రేరేపించే విధంగా ఉందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను జాయింట్ డైరెక్టర్ తనిఖీలు

రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త



మండలంలో గల మూడు ప్రభుత్వ ఆసుపత్రుల ను గురు వారం రాష్ట్ర మాతా శిశు ఆరోగ్య విభాగ జాయింట్ డైరెక్టర్ డా.రత్నావళి ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ముందుగా జడ్డం గి పి.హెచ్.సిని తనిఖీ చేసారు. పి.హెచ్.సిలో వైద్యపరీక్షలకు వచ్చిన గర్భిణీ పెద్దాడ చక్రవేణి ను ఆమె చూసి హెచ్.బి తక్కువ గా ఎందుకు ఉందని, ఏ చర్యలు తీసుకొంటున్నారని ఏ.ఎన్.ఎం. మంగని అడగటం జరిగింది. ఆపరేషన్ థియేటర్‌లో ఆటో క్లవ్ మిషన్, గ్రీన్ క్లాత్‌లు, ప్రతీ చోట నేమ్ బోర్డులు లేకపోవడం, మరుగుదొడ్లు, పరిసరాలు శుభ్రత సరిగాలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ల్యాబ్, జనరల్ వార్డులను పరిశీలించారు. ఏఎన్.యంలు, ఎం.ఎల్.హెచ్.పి.లు క్షేత్రస్థాయిలో అందిస్తున్న వైద్య సేవలను ఆరా తీశారు. పి.హెచ్.సి లో ప్రసవాలు సంఖ్య తగ్గడానికి కారణాలు ఏమిటని అడగటం జరిగింది. గత ఆరు నెలలుగా జరిగిన ప్రసవాల రికార్డులను చూసారు. బర్త్ వెయిటింగ్ హాలు లేకపోవడం ప్రధాన కారణమని వైద్య సిబ్బంది ఆమెకు తెలిపారు. పి.హెచ్.సి.చుట్టూ అసంపూర్తి ప్రహరీ గోడ, లోదొడ్డి సబ్ సెంటర్ కు నేటికీ మందులు మంజూరు కాలేదని, నైట్ వాచ్ మెన్, కంటినిజెంట్ వర్కర్, సిబ్బంది క్వాటర్స్ కాకుండా 17 అంశాలను గుర్తించి నమోదు చేసుకున్నారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి అన్ని విభాగాలను తనిఖీ చేసి లోపాలు ఎందుకు ఉన్నాయని అరా తీశారు. రాజవొమ్మంగి జడ్పీ హైస్కూల్—లో పదోతరగతి విద్యార్థినులకు అందుతున్న వైద్య సేవలను అడగటం జరిగింది. లాగరాయి పి.హెచ్.సి ని తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ప్రభుత్వ లక్ష్యం పై సమస్యలను తెలుసు కొనేందుకు తనిఖీలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఏ.ఎన్.ఎం.లు ఖాళీలు, గైనిక్ సమస్యలను తెలుసుకుంటున్నట్లు వివరించారు. వివరాలు కమీషనర్ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. కార్యక్రమంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ ప్రవర్ష, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, వైద్యాధికారులు డా. యామిని ప్రియ, డా.నాగార్జున, డా.సుష్మ, డా.నాగార్జున, సి.హెచ్.ఓలు పద్మావతి, దైవకృపాచార్యులు, యం.పి.హెచ్.ఇ.ఓ లక్మనరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ద్వారా సాగునీటి సమస్యకు పరిష్కారం..

రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త



ఉపాధి హామీ ద్వారా సాగునీటి కాలువ లోపల ప్రక్కన తుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించి కాలువను పూర్తిగా శుభ్రం చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. జడ్డంగి మడేరు ఆనకట్ట కుడి కాలువ సాగునీరు రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాలకు చెందిన 1,400 ఎకరాలు సాగు భూమికి నీరు అందాల్సి ఉంది. దట్టంగా చెట్లు, పిచ్చి మొక్కలు అల్లు కోవడంతో సాగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. ఉపాది ద్వారా జడ్డంగి, చెరుకుంపాలెం పంచాయతీలకు చెందిన ఉపాధి వేతనదారులతో పనులు చేయిస్తున్నట్లు ఏ. పి.ఓ సురేష్ కుమార్ అన్నారు. గురువారం పనులను ఏ. పి.ఓ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏ. పి.ఓ సురేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్వరరావు , వేతనదారులు పాల్గొన్నారు.

## పేదలకు రగ్గుల పంపిణీ చేసిన దేవరపల్లి తాతాజీ

బోర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తున్న దేవరపల్లి తాతాజీ ప్రతి ఏడాది చలి కాలంలో సేవారధి స్వచ్ఛంద సేవకుల రాజవొమ్మంగి వారి ద్వారా పేదలకు రగ్గులు పంపిణీ చేస్తున్నారు. కొయ్యూరు సమీపంలోని శనివారంపాడు గ్రామంలోని కొందు కుటుంబాలకు చలి రగ్గులు గురువారం పంపిణీ చేశారు. తాతాజీ లా స్వచ్ఛంద సహాయం చేయాలనుకునే వారు మా సేవారధి స్వచ్ఛంద సేవకులు, రాజవొమ్మంగి తరపున సహాయ సహకారాలు అందిస్తామని వ్యవస్థాపకులు చోడి బాబు సుధాకర్ జాషువాలు తెలిపారు.

## స్కూల్ విజిట్ చేసిన ఎంపీడీవో

దేవీపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట పంచాయతీ కమలంపాలెం గ్రామంలో కోయ ఎయిడెడ్ ఎలిమెంట్ స్కూల్ విజిట్‌లో భాగంగా భోజనం ఎలా ఉందని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. బాగుంది అని పిల్లలు అన్నారు. స్కూల్ టీచర్ పిల్లల చదువుపై ఆరా తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.రత్నకుమారి స్థానిక సర్పంచ్ మడకం దుర్గ వైస్ సర్పంచ్ బుద్దిగ శ్రీనివాస్ సెక్రెటరీ సౌజన్య రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన

అనంతగిరి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్‌తో కలిసి పినకోట పంచాయతీ గుమ్మంతి, బల్లగరువు గ్రామాల్లో పర్యటిం చారు. బహిరంగ సభ నిర్వహణ కు బల్లగరువు సమీపంలో అనువైన స్థలాన్ని పరిశీలించారు. పి.ఓ మాట్లాడుతూ సభ వేదికను బల్లగరువు గ్రామం వద్ద ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె.వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఈఈ టి.కొండయ్య పడాల్, పాడేరు డి.ఎస్.పి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన గ్రామాలకు రోడ్ల నిర్మాణాలు వేగవంతం..

పాడేరు, డిసెంబర్19,ప్రభాతవార్త



మారు మూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మాణాలు నిర్దిష్టమైన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడి ఏ పిఓలు, పంచాయతీరాజ్, పిఐయు, రహదారులు భవనాలు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలానికి ముందుగానే రోడ్లు, వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు మంజూరు చేసిన రోడ్లను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాడేరు డివిజన్ పరిధిలో రహదారులు, వంతెన నిర్మాణాలకు 29పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 10 పనులకు అటవీశాఖ అభ్యంతరాలు ఉన్నాయని పంచాయతీరాజ్ ఇంజ నీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా అటవీశాఖ ఉన్నతాధికారులకు లేఖ రాసి అను మతులు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో చింతూరు ఐటిడిఏ పి.ఓ అపూర్వ భరత్, రంప చోడవరం పి.ఓ కె.సింహాచలం, పంచాయితీరాజ్ పెదబయలు డి.ఇ.రవికుమార్, అరకు డి.ఇ. రవికుమార్, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో, వసతి గృహాల్లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం

పాడేరు,డిసెంబర్19, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (అర్‌బి ఎస్‌కె)లో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి ని ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పం తో నిర్వహిస్తున్నా మనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో గల 64 ఆరోగ్య కేంద్రాల పరిధి 3214 అంగన్వాడీలలో 1,01,633 పిల్లలు ఉన్నారని, 3124 ఎంపీపీ, ఎంపీయూపీ, జిల్లా పరిషత్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్, హాస్టల్స్ ఉన్న 1,99,993 మంది పిల్లలు ఉన్నారని అయన తెలిపారు. 64 ఆరోగ్య కేంద్రాల పాతిధిలో ఉన్న ఏ.ఎన్.ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు కలిసి ప్రతి గురువారం మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు స్కూల్ విద్యార్థులకు వారి స్కూల్‌ల వద్ద, ప్రతి శనివారం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు అంగన్వాడిల వద్ద, మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు స్కూల్స్‌లో ప్రాథమికంగా స్క్రీనింగ్ చేస్తారని పిల్లల్లో ఎవరైనా అనారోగ్యంతో ఉన్నవారిని పీహెచ్సీకి రిఫర్ చేస్తారని. వారిని పిహెచ్సిలో ఉన్న వైద్యులు చెకప్ చేసి అవసరమైన టెస్టులు చేసి వారికి తగిన శస్త్ర చికిత్సలు అందిస్తారని డీఎం అండ్ హెచ్ఓ భాషా తెలిపారు. ఇప్పటివరకు 1532 అంగన్వాడీలలో 34,501 పిల్లలను స్క్రీనింగ్ చేయడం జరిగిందని 3124 స్కూల్స్‌లో 93,264 పిల్లలను స్క్రీనింగ్ చేయడం జరిగిందని అంగన్వాడీలలో మిగిలిన 67,132 పిల్లలను, 1,06,729 పిల్లలను మార్చి 31వ తేదీలోగా స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని జమాల్ భాష స్పష్టం చేశారు.

## మొబైల్ టవర్ల నిర్మాణాలు వేగవంతం చేయండి..

పాడేరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త



సెల్ టవర్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి ఐటిడిఏ పి.ఓలు, సబ్ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, జియో, ఎయిర్ టెల్, బి.ఎస్. ఎన్.ఎల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సెల్ టవర్లు నిర్మాణానికి సమగ్రమైన సర్వే చేసి జిల్లా స్థాయి కమిటీలో చర్చించి అనుమతులు జారీ చేస్తామన్నారు. జి.మాడుగుల, పెదబయలు, అనంతగిరి, ముంచంగిపుట్టు మండలాల్లో సమస్యలను పరిష్కరించి సెల్‌టవర్లు నిర్మించాలని సూచించారు. కొయ్యూరు మండలం వెలగలపాలెం గ్రామంలో జియో టవర్ నిర్మాణానికి సంబంధి భూ యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని చెప్పారు. 139 ఎయిర్ టెల్ టవర్లకు 136 టవర్లు రేడియేషన్ అందిస్తున్నాయన్నారు. మిగిలినవి త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. బి.ఎస్.ఎన్.ఎల్ 395 టవర్లలో 302 టవర్లు పూర్తి చేసారని మిగిలినవి త్వరగా పూర్తి చేయాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో 364 టవర్లకు 207 టవర్లకు రేడియేషన్ అందిస్తున్నాయని మిగిలిన 157 టవర్లు మార్చి నెలాఖరునాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సైట్లు ఎట్టి పరిస్థితిలో రద్దు చేయడానికి అవకాశం లేదన్నారు. నిర్దేశించిన ప్రతి సైటులోను సెల్ టవర్లను పూర్తి చేయాలని అన్నారు. సెల్ టవర్లకు కేటాయించిన భూములను సర్వే పూర్తి చేయడానికి బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. జియో 71, బిఎస్ఎన్ఎల్ 130 టవర్లకు కేటాయించిన భూములు సర్వే వేగంగా పూర్తి చేయాలని పేర్కొ న్నారు. పర్చువల్గా చింతూరు పిఓ అపూర్వ భరత్, జియో, ఎయిర్టెల్, బి.ఎస్.ఎన్.ఎల్. అధికారులు పాల్గొన్నారు.

## చింతపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ..

చింతపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో గంజాయి సాగు రవాణా కట్టడికి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక డిఎస్పి షేక్ షహబాజ్ అహ్మద్ అన్నారు. గురు వారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. క్రైమ్ రికార్డులు కేసులు తాజా పరిస్థితిని పరిశీలిం చారు. ఈ సందర్భంగా పోలీసులతో డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి వ్యాపారులు ఒడిస్సాలో గంజాయి కొనుగోలు చేసుకుని గిరిజన ప్రాంతం మీదుగా మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు గంజాయి రవాణాన్ని పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. పోలీసులు గంజాయి రవాణాపై సమాచార వ్యవస్థను మెరుగుపరచుకోవాలన్నారు. గంజాయి సాగు రవాణాపై ప్రత్యేక మిగతా పెట్టాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ అధికారులు గిరిజన గ్రామాలను సందర్శించి ఆదివాసీలతో మమేకం కావాలన్నారు. గంజాయి సాగు రవాణా వల్లే కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. చింతపల్లి, లంబసింగి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మండల కేంద్రాలు వారపు సంతల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. శని ఆదివారాలలో లంబసింగిలో గస్తీ పెంచాలన్నారు సర్వీస్ వాహనాలు పరిమితికి మించి ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వీస్ వాహనాలు ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ , ఇన్సూరెన్స్, ఆర్ సి లేకుండా వాహనాలను నడపరాదన్నారు. సర్కిల్ పరిధిలో శాంతిభద్రలు పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలి..

వి.ఆర్.పురం, డిశంబర్19, ప్రభాతవార్త




గిరిజన రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసు కోవాలని తహసీల్దార్ సరస్వతి సూచించారు. గురువారం మండలంలోని రామవరం గ్రామంలో సర్పంచ్ కారం బుచ్చమ్మ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. తహ సీల్దార్ సరస్వతి గిరిజన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశాలను ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కారం. లక్ష్మి మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ భూములకు సంభందింన సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. రైతులు సాగుచేసు కుంటున్న భూములకు పట్టాలు లేని వారు, వారసత్వపు భూ మార్పిడి చేసుకోవాల్సినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే విధంగా తాము సాగుచేసుకుంటున్న భూములకు సంబంధించి, ఎలాంటి సమస్యలున్న రెవెన్యూ సదస్సుల్లో అధికారుల దృష్టికి తీసుకొనిరావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆర్.ఐ.మడకం, రామకృష్ణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం..

ఎలమంచిలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పట్టణంలోని పాత వీధిలోని ఇనుప విద్యుత్ స్తంభం తుప్పు పట్టి ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో ఉంది. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తుప్పు పట్టిన ఇనుము విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాన్ని అమర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## మెగా జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలోని ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఈనెల 28న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడ పత్రికను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన గాని సత్య ప్రసాద్ ఆవిష్కరించారు. నక్కపల్లి మం డలం సారిపల్లపాలెం వద్ద ఉన్న హెూం మంత్రి వంగలపూడి అనిత ఇంటికి వచ్చిన ఆయన ముందుగా పార్టీ నాయకులను కలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గోడ పత్రికను ఆవిష్కరించి జాబ్ మేళా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగానే సత్య ప్రసాద్ మాట్లాడుతూ నక్కపల్లి మండలానికి మంచి భవిష్యత్తు ఉందని, రానున్న కాలంలో పారిశ్రా మికంగా అభివృద్ధి చెందబోతుందని, అందుకోసం హెూం మంత్రి అనితమ్మ కష్టపడుతున్నారని చెప్పారు. నక్కపల్లి మండలం అభివృద్ధి విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లతోపాటు కూటమి ప్రభుత్వం, ఎంపీ సీఎం రమేష్‌లు కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. హెూమ్ మంత్రి వంగలపూడి అనితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సుమారు 50కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాకు వస్తున్నాయని, పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు తెలియజేసారు. ఈ మెగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ కూడా స్కిల్ డెవలప్మెంట్ వారు అందుబాటులో ఉంచారని చెప్పారు. పాయకరావుపేట నియోజక వర్గంలో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే ఈ జాబు మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు ఉపయోగించు కోవాలని కోరారు. ప్రధానంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి పార్టీ నాయకులు విలియం కేరి దార్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆత్మగౌరవం కోసం నూర్ బాషా, దూదేకుల జనగర్జన

అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అణచివేత, వెనుకబాటు తనం, జాతి కుల వివక్ష, ఆత్మగౌరవం కోసం నూర్ బాషా, దూదేకుల జనగర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ తెలిపారు. గురువారం లక్ష్మీనారాయణ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం జనాభాలో సగభాగం మేం ఉన్నప్పటికీ అణచివేతకు గురి అవుతున్నామన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో దశాబ్దాల కాలంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. చాలాకాలంగా మా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ఇంకా పోరాటాల ద్వారా నే సాధిం చుకోవాల్సి ఉందని అన్నారు. మహా గర్జనలో ప్రత్యేక అజెండా రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెడతామని అన్నారు. ఏలూరు జిల్లా సంఘ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఎటువంటి గుర్తింపు లేకుండా అవమానాలు భరిస్తూ బ్రతుకుతున్న నూర్ బాషా దూదెకులు సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ఉత్తరాంధ్ర నుంచే ఉద్యమం ప్రారంభం కావడం అభినందనీ యమన్నారు. జన గర్జన కార్యక్రమంకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి ఫరూక్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హాజరు కానున్నారని తెలిపారు. సంఘ ముఖ్య సలహాదారులు దావూద్ ఆలీ మాట్లాడుతూ ఈనెల 20, 21 తేదీల్లో పెందుర్తిలో జరుగనున్న జనగర్జన కార్యక్రమంకు సుమారు పదివేల మంది హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమం కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా కమిటీ అధ్యక్షులు కొండా సాహెబ్, జిల్లా గౌరవ అధ్యక్షులు మటన్ బాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్సర్, సహ కార్యదర్శి ఆర్టీసీ సుభాన్, షేక్ సంషుద్దీన్ పాల్గొన్నారు.

## రెల్లి కులస్థులకు తగిన ప్రాధాన్యత కల్పించేటట్టు కృషి చేయాలి



నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు గుర్తుంపు ఉన్నట్టే రెల్లి కులస్థులు కూడా అన్ని రంగాలలో న్యాయం జరగాలని అనకాపల్లి జిల్లా రెల్లి కుల ఉపాధ్యక్షులు బంగారి రాజు ఆ సంఘం నాయకులు బంగారి అప్పారావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భం గా నక్కపల్లిలో గురువారం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా రెల్లి కులస్తులు బతుకు మాత్రం అంతంత మాత్రమే అని ఇప్పుడు వరకు ఏనాడూ నాయకులు మా జాతిని పట్టించు కోలేదని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని జీవితం గడుపుతున్నాని అన్నారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గత ఎన్నికలు ప్రచారంలో నోటి వెంట రెల్లి కులస్థులు కు అండగా వుంటానని అన్నారు. ఆరోజు నుండి రెల్లి జాతికి మంచి రోజులు వచ్చాయని మార్పు మొదలు అవ్వడమే కాకుండా సమాజంలో కాస్త గౌరవం గుర్తుంపు వస్తున్నాయని అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా తగిన ప్రాధాన్యత లేక రెల్లి జాతి ఎదుగుదల తగ్గుతుందని వాపోయారు. ఎస్.సి వర్గీకరణలో అయినా న్యాయం జరుగుతుందని ఆశిస్తూ న్నామన్నారు. దీనికి కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మా జాతి అభివృద్ధి కొరకు ఆదుకోవాలని కోరారు. అలాగే ఎస్.సి కార్పొరేషన్ నిధులు కూడా మావరకు సరిగ్గా అందడం లేదని ఎంతో మంది చుదువుకుని పిల్లలు ఉపాధి లేక వున్నారని ఇకనైనా రాష్ట్ర హెూం మంత్రి అనితమ్మ నాయకత్వంలో రెల్లి జాతికి న్యాయం జరుగుతుంది అని ఆశిస్తూన్నామని అన్నారు. పట్టణంలో అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు జరిగినట్టే రెల్లి కాలనీలో కూడా అభివృద్ధి నోచుకోవడం లేదని ఇకనైనా తమకు రావాల్సిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొరకు నిధులు విషయంలో తగిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు. మందపాటి నాగేశ్వరావు, కె.నూకరాజు బి.అంజి. కె.రమణమ్మ, బి.సంధ్యా రాణి, కె.లక్ష్మి, బి.పార్వతి. బి.సత్తిబాబు. బి. వెంకాయమ్మ, కె.రమణ పాల్గొన్నారు.

## గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి..

నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



పాల్తేరు గ్రామానికి ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ ట్రస్ట్ సభ్యులు పాల్తేరు గ్రామంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. తోట నగేష్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని అభినందించారు. హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు సేవలను కొనియాడారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు, సహకారంతో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ న్యాయవాది రాంబాబు గత కొన్నేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి దేవవరపు లోవరాజు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రగడ వీరబాబు, దేవవరపు వెంకటరమణ, ఎంపిటీసీ చిట్టిబాబు, దేవవరపు శివరాజ్, దేవవరపు రాము, దేవవరపు సత్యనారాయణ, దేవవరపు శ్రీనివాసరావు, గణసాల గంగేశ్వరరావు, గోనెల సత్తిబాబు,కట్టా శ్రీనుమాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలు పరిష్కారానికే గ్రామసభలు..



మాకవరపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రైతులకు సంబంధించిన భూసమస్యలు పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని మాజీ ఎంపీటీసీ సుర్ల గౌరీ శంకర్రావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కొండల అగ్రహారం లో రెవిన్యూ గ్రామ సభ నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో రైతుల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సభలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు గౌరీ శంకర్రావు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కొండల అగ్రహారం రెవిన్యూ పరిధిలో రీ -సర్వే ప్రక్రియ ముగిసింది అన్నారు. అయినప్పటికీ విస్తీర్ణంలో తేడాలు, ఒకరు భూములు ఒకరికి నమోదైనట్లు గుర్తించి నట్లు తెలిపారు. ఎప్పటికైనా రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి రైతు వ్యక్తిగత రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ రీ-సర్వే జరిగినప్పు టికీ చిన్నచిన్న లోపాలు ఉన్నట్లు రైతుల నుంచి దరఖాస్తుల వస్తున్నట్లు తెలిపారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను గ్రామ రెవెన్యూ అధికారులతో చర్చించి రైతులకు పూర్తిస్థాయిలో రికార్డులు సరిచేయడం జరుగుతుందని డిటి తెలిపారు.గ్రామ పెద్దలు సుర్ల బెన్నియ్య నాయుడు రీ-సర్వే డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి ఆర్ఐ జెట్టి, గ్రామరెవెన్యూ అధికారి నాగమణి వీఆర్వోలు సూర్యనారాయణ, సాంబశివరావు, సూర్యకుమారి, రమణ, చిరంజీవి, ప్రసాద్, రమణ రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు



ఎలమంచిలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. టిఆర్ ఎర్త్ ఇం డియా ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధులతో నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందర విజయకుమార్ అనంతరం మాట్లా డుతూ గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి లేని ఆంధ్ర రాష్ట్రాన్ని చూసామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని అన్నారు. ఈ నూతన భవనంలో అన్ని వసతులతో కూడిన వైద్యం ప్రజలకు అందించడానికి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందని పరుగు రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధిలో పోటీ పడతామని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రభుత్వ వైద్య సిబ్బంది వైద్యాధికారులు పాల్గొన్నారు.

## సంకల్పంతో మాదకద్రవ్యాల మత్తుకు చెక్..



అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

సంకల్పం కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల మత్తుకు చెక్ పెట్టాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాల మత్తును "సంకల్పం" కార్య క్రమం ద్వారా తరిమేద్దామని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, మహిళల భద్రతా, సైబర్ నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలు పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. 2022, 2023, 2024 మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను, వాటి ప్రస్తుత దర్యాప్తు స్థాయిని అడిగి తెలుసు కున్నారు. అదే విధంగా క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో రేంజ్ డీఐజీగతో పాటు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, అనకాపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ టివి విజయ్ కుమార్, ఎస్సైలు వి.సత్యనారాయణ, డి.ఈశ్వరరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 450 కేజీల గంజాయి స్వాధీనం

గొలుగొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మహారాష్ట్రకు చెందిన వాహనంలో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల నుండి అనకాపల్లి జిల్లా మీదుగా విశాఖపట్నం వైపు తరలిస్తున్న గంజాయి వాహనాన్ని పోలీసులు పట్టు కున్నారు. జిల్లా యంత్రాంగం ఇచ్చిన టాస్క్‌ను కృష్ణదేవి పేట, గొలుగొండ పోలీసులు చాకచక్యంగా సేదించారు. 450 కేజీల గంజాయిని వాహనం పైన తార్పా లిన్ అడుగు భాగంలో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి తరలిస్తుండగా పోలీసుకు పట్టుబడ్డారు. గొలుగొండ మండలం చెన్నయ్యపాలెం సమీపంలో పట్టుబడిన గంజాయి కేసు వివరాలను నర్సీపట్నం డి.ఎస్.పి మోహన్ సిఐ రేవంతంతో కలిసి గొలుగొండ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఒరిస్సా మల్కాజ్ గిరి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు రాజేష్ శర్మ, కిలో మహదేవ్ లైలాండ్ వాన్‌లో గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. వీరు వద్ద నుండి 450 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో మరింత లోతైన విచారణ జరుగుతుందని మిగిలిన ముద్దాయిలను కూడా పట్టుకుంటామని వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఇచ్చిన సిబ్బంది ఎంత వ్యూహాత్మకంగా వ్యవహరించి సేదించారన్నారు. ఈనెల రెండవ తేదీన మొదలైన వీరి ప్రయాణం రాష్ట్రాలు దాటి రవాణాలు చేసుకుంటూ చివరకు మల్కాజ్ గిరి చేరుకున్నారన్నారు. అక్కడ 450 కేజీల గంజాయిని కిలో 5000 చొప్పున 22 లక్షలు 50 వేలకు బేరం చేసుకున్నారన్నారు. వ్యాన్ గూడు ఆర్పాలిన్ కింద ఐరన్ మెస్ ఏర్పాటు చేసి అనుమానం రాకుండా ఖాళీవ్యానుగా చిత్రీకరించార న్నారు. జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాలను కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు, గొలుగొండ ఎస్ఐ రామారావు సిబ్బందితో సమన్వయం చేసుకొని సేదించారన్నారు. పట్టుబడిన ఇద్దరుపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు 1912 టోల్ ఫ్రీ సేవలు

కసింకోట, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ పరిధిలోని వినియోగ దారులు 1912 సేవలు వినియో గించు కోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమ్మెంగి రామ కృష్ణ తెలిపారు. కసింకోటలోని ఆర్ఇసిఎస్ ప్రధాన కార్యాల యంలో గురువారం విద్యుత్ ఎందన వారోత్సవాల్లో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని తద్వారా విద్యుత్ వినియోగదారులు సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. ప్రధానమంత్రి సూర్య యువజన పథకాన్ని వినియోగదారులు సోలార్ రుఫ్టాప్ ఏర్పాటు కోసం, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందిస్తే సిబ్బంది పరిష్కరిస్తారని చెప్పారు. ఆన్లైన్ ద్వారా కరెంట్ మీటర్లకు దరఖాస్తు చేసుకుంటే ఏడు రోజుల్లో సర్వీసు వేస్తామని తెలి పారు. డివిజన్ పరిధిలో బయ్యవరం, గుల్లిపల్లి, గ్రామాలను మోడల్ గ్రామాలుగా తీసుకున్నామని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యకర్ యోజన ద్వారా ఏర్పాటుచేసిన సోలార్ గ్రూప్ టాప్‌ల వలన విద్యుత్తు పొదుపు చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఏఏఓ మధు, ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంపెనీ సెక్రటరీ అవగాహన సదస్సు

చోడవరం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కామర్స్ విద్యార్థులకు కంపెనీ సెక్రటరీస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విశాఖపట్నం చాంబర్ ఆఫ్ సెక్రెటరీ చైర్మన్ మనోజ్, కళాశాల ప్రిన్సి పాల్ డా.పి.కిరణ్ కుమార్, హెచ్ఓడి వి.అప్పలనాయుడు పాల్గొన్నారు. సందర్భంగా చైర్మన్ మనోజ్ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు అనేక రకమైన సదుపాయాలతోపాటు, ఉద్యోగ అవకాశాలు కంపెనీ సెక్రటరీస్ కోర్సులపై అవగాహన కలిగించారు. కంపెనీ సెక్రటరీ కోర్సుల లో ఒకటి, రెండు, మూడు దశలలో ఉండే ఉద్యోగ అవకాశాల్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కామర్స్ కోర్సు చదివిన విద్యార్థులకు పట్టణాల్లో విపరీత మైన డిమాండ్ ఉన్నదని, ఎలాంటి అదనపు కోర్సులు నేర్చుకోవడం వల్ల త్వరగా ఉద్యోగాలు కొందరుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కామర్స్ హెచ్ఓడి వి.అప్పలనాయుడు మన కళాశాలలో కామర్స్ విద్యార్థులకు అనేక రకాల అవకాశాలు కలిగాయని మిగతా విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని తెలియజేశారు. మెంబర్స్ గణేష్, వినోద్ మరింత అవగాహన కలిగించారు. కామర్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్ బి.పిచ్చమ్మ, గెస్ట్ లెక్చరర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.







## ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుంది..



ఎలమంచిలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ పాల్గొన్నారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తుందని, కష్టపడిన ఏ కార్యకర్తను తెలుగుదేశం పార్టీ మర్చిపోదని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు త్వరలోనే న్యాయం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మరొక పది రోజులు సమయం మాత్రమే ఉందని, ఈ పది రోజులు తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదుపై ప్రతి కార్యకర్త కలిసి పనిచేయాలని,అధినేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, త్వరలోనే మరిన్ని నామినేటడ్ పదవుల భర్తీ ఉంటుందని, కో ఆపరేటివ్ సొసైటీల చైర్మన్‌లుగా తెలుగుదేశం పార్టీ నాయకులను గుర్తించమని పార్టీ అధిష్టానం తెలియజేసింది అని అన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు అండదండగా నాయకులు ఉంటారని, ఎవరు అధర్య పడకుండా అందరూ కలిసిమెలిసి పనిచేయాలని, కూటమి ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషించాలని, సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కాండ్రకోట చిరంజీవి, జిల్లా కార్యదర్శి పీల తులసీరామ్, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, జనపరెడ్డి నరసింగ రావు, వసంతవాడ దిన్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, రాష్ట్ర అంగన్వాడి సెల్ ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్టారు సాంబ, మండల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో గురుకుల విద్యార్థికి సిల్వర్ మెడల్

గొలుగొండ డిసెంబర్ 19, ప్రభాతవార్త



గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి చిటికెల కుమారస్వామి పవర్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలిపారు. ఈ సంద ర్భంగా కళాశాలలో విద్యార్థిని అభి నందిస్తూ వివరాలు తెలియ జేశారు. హైదరాబాదులో నిర్వహించిన సౌత్ జోన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కళా శాల నుండి విద్యార్థి పాల్గొన్నాడని అన్నారు. ఈ నెల 8 నుంచి 11 వరకు జరిగిన పవర్ 53 కేజీల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ పోటీల్లో కుమారస్వామి తన ప్రతిభను చాటాడని కొనియాడారు. జాతీయస్థాయిలో రాణించే విధంగా విద్యార్థిని ప్రోత్సహిస్తామని ప్రిన్సిపల్ అన్నారు. పిడి శివాజీ, పీఈటి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వెంకట్రావు తోపాటు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ కూలి మృతి

మాకవరపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



నర్సీపట్నం-తాళ్లపాలెం ప్రధాన రహదారిలో ఆటో లారీ ఢీకొన్న సంఘటనలో మహిళ కూలి మృతి చెందింది. ఈ మేరకు మండ లంలోని సెట్టిపాలెం సమీప ప్రధాన రహ దారిలో మహిళా కూలీలు తీసుకొస్తున్న ఆటో లారీ ఢీకొట్టడంతో మహిళా అక్కడికి అక్కడే మృతి చెందినట్లు స్థానికులు చెబు తున్నారు. భీమ బోయినపాలెం శివారు చిం తల గ్రామానికి చెందిన రెడ్డి సత్యవతి (45)గా గుర్తించారు. చింతలూరు చెందిన కొంతమంది మహిళలు కసింకోట మండలం ఆనందపురం సమీప బీర్ల ఫ్యాక్టరీలో రోజు కూలి పని చేస్తుంటారు. గురువారం యధావిధిగా పనులు ముగించుకున్న కూలీలు ఆటో తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఈ సంఘటన జరిగింది. కాగా చింతలూరు గ్రామం నుంచి ప్రతిరోజు కొంతమంది మహిళలు ఆటో పై బయలుదేరి బీర్ల ఫ్యాక్టరీకి వెళ్లి వస్తుంటారు. గురువారం పనులు ముగించుకొని మరో 15 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటున్న సమయంలో దుర్ఘటన జరిగింది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చచ్చిపోతున్నా చూసి తోటి మహిళా కూలీలు నడిపించారు. విషయం తెలుసుకున్న భీంబోయినపాలెం చింతలూరు గ్రామస్తుల్లో విషాద సాయిలు అలుముకున్నాయి. మృతురాలు సత్యవతికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద వివరాలు సేకరిస్తున్నారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు



నర్సీపట్నం, డిసెంబర్ 19,ప్రభాతవార్త

అన్నవరం దేవస్థానం ఈఓ వి.సుబ్బారావు గురువారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో బలిఘట్టం సత్యనారాయణస్వామి ఆలయం అన్నవరం దేవస్థానానికి ధత్తత ఇవ్వబడిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయంలో పనిచేస్తున్న అర్చకులు, మంగలి, చాకలి, స్వీపర్, వాచ్మెన్ వంటి సిబ్బంది జీతభత్యాలు అన్నవరం దేవస్థానం చెల్లించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపై ఈఓ సుబ్బారావు బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిసి చంద్రశేఖర్, పిఆర్ఓ కొండలరావు, సూపరింటెండెంట్ రమణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో దివ్య తేజ, ఆలయ అర్చకులు భద్రాచల రామం పాల్గొన్నారు.

## భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులే పరిష్కారం

శృంగవరపుకోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



భూ సమస్యల ద్వారా పరిష్కారం దొరుకుతుందని తహశీల్దార్ అరుణకుమారి తెలిపారు. మండలంలోని వసి, తిమిడి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముందుగా అర్జీలు సమర్పిస్తే 45 రోజుల్లో సమస్యలు పరిష్కారిస్తామన్నారు. ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఎన్నో ఏళ్ళు నుంచి పరిష్కారం కాని భూ సమస్యలు రెవెన్యూ సదస్సులు ద్వారా పరిష్కారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డీటీ కీర్తన, సర్పంచ్ త్రినాధమ్మ, గ్రామ పెద్దలు వబ్బిన సతీష్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి రవాణా : బొబ్బిలి సిఐ నారాయణరావు



తెర్లాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

మండలంలోని గురువారం ఉదయం తెర్లాం జంక్షన్ దగ్గరలో ఆటో కారులో హోండా క్విట్‌లో అక్రమంగా కోరాపుట్ నుంచి రామభద్రపురం వైపు రవాణా చేస్తున్న 18 కేజీల గంజాయిని పట్టుకుని నలుగురు నిందితు అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు బొబ్బిలి రూరల్ సిఐ నారాయణరావు విలేకర్లకు తెలిపారు. ఒడిశా నుంచి కోరాపుట్ చెందిన ఇద్దరు వ్యక్తులు రెండవ కార్లో ఉన్న హర్యానా రాష్ట్రానికి చెంఇన ఇద్దరు వ్యక్తుల రేంద్ర సింగ్, సునీల్ రాణాలు కలిసి హర్యానాకు చెందిన ఒక వ్యక్తికి చేరవేసేందుకు తీసుకెళ్తాన్నారని అందుకు మొదట వ్యకిత వీరేంద్రసింగ్‌కు యాభై వేలు, రెండవో వ్యక్తి సున్ రానాకు 30 వేలు ఇట్టుకు ఒప్పందం కుదుర్చుకున్నారని బాదితులు పోలీసులు ఎదుట తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

## భూ బాదితులకు దిక్కెవరు ప్రభుత్వమే ఆదుకోవాలి

చీపురుపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



గత ప్రభుత్వం కక్ష సాధింపులు, తప్పుడు సర్వేల కారణంగా వందలాది ఎకరాల జిరాయితీ భూములు నిషేదిత భూముల జాబితాలోకి మళీ పోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న రైతున్నకి దిక్కెవరు అంటూ రాష్ట్ర పౌరసరఫరా శాఖ డైరెక్టర్ మాజీ విప్ గద్దేబాబూరావు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా స్థానిక చీపురుపలి పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నాడు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై రైతు ఎదర్కొంటున్న రకాల ఇబ్బందులనుపై అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తాతల కాం నుంచి తాము సాగు చేసుకుంటున్న జిరాయితీ భూములు గత నాఉగు ఐదు ఏళ్ళల్లో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22ఎ)లోనికి ఎల బదలాయింపు రగాయంటూ గద్దేబాబురావు అధికారులను ప్రశ్నించారు. రాజకీయ కక్షతో రాజకీయ నాయకుడైన తన జిరాయితీ భూములను కూడా ప్రభుత్వ నిషేదిత జాబితా భూములో చేర్చడం శోచనీయమన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది బాదితులకు న్యాయం చేయాని ఈ సందర్భంగా గద్దె కోరారు. రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు సంబందించిన అన్ని సమస్యలను స్వీకరించి పరిష్కరించాని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.రాజారావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసగిరి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, మాజీ రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు, తెలుగుదేశం మహిళా ప్రతినిధి హారతి సాహు, జనసేన నాయకుడు కోట్ల కృష్ణ, దేశంపార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగరాజు, వివిధశాఖాధికారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు, డ్రైనేజ్ పనులు చేసే నాధుడు కరువాయే

మెరకముడిదాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంత సిసి రోడ్లు, కాలువలు నిర్మించాలని పల్లె పండుగ అనే ఒక బృహత్తర కార్యక్రమం చేపట్టింది. అంతవరకు బాగానే ఉంది. అన్నీ ఉన్న అల్లుని నోట్లు శని అన్నట్లు ఈ పనులు చేపట్టేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. ఈ పనులు చేపట్టాలంటే ముందుగా పెట్టుబడులు కావాలి. టీడీపీ పార్టీలో ఉన్న నాయకత్వం కావచ్చు, గ్రామీణ ప్రాంత నాయకులు కావచ్చు ముందుగా పెట్టుబడి పెటి ముందుకు రాని వైనం, పోనీ ఎవరైనా సాహసిద్దమంటే బిల్లులు సకాలంలో అవుతాయో లేదో ఓ ఆందోళన గత వైఎస్సార్ ప్రభుత్వం గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చేసేందుకు చుక్కలు చూపించింది. ఈ అనుభవంతో ఎవరూ ముందుకు వచ్చి సాహించలేకపోతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన ఎండమావి అవుతుంది. పనులు వచ్చినా చేపట్టకపోవండంతో గ్రామీణ ప్రాంతాల్లో నాయకులు ప్రజలు ముందు చులకన అవుతున్నారు. వివరాల్లోకి వెళ్లఆ కొండలావేరు పంచాయతీ మధుర గ్రామమైన బాడాం గ్రామానికి సుమారుగా 15 లక్షలు ఈ పల్లె పండుగలో భాగంగా మంజూరైంది. ఈ గ్రామంలో ముఖ్యంగా ప్రతి వీధిలోనూ కాలువలు లేక వాడుక నీరు సిసి రోడ్లపై వదులుతున్నారు. దీంతో సిసి రోడ్లు నాచు పట్టి వృద్దులు, చిన్న పిల్లలు ప్రమాదాలకు లోనవుతున్నారు. కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడంతో పల్లె పండుగలో వచ్చిన 15 లక్షలు గ్రామ అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితి. ఇప్పటికైనా ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ యంతాంగం దృష్టి సారించి గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పల్లె పండుగ అభివృద్ధి పనులు చేపట్టాలని బాడాం గ్రామస్తులు కోరుతున్నారు.

## స్కూల్ బస్సు రాకపోకల ఇబ్బందులు హైవే ఎదుట నిరసన



పాచిపెంట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

హరిత రహదారి నిర్మాణం పనులు జరుగుతుండటంతో సాలూరు వెళ్లే రహదారిపై మట్టి ఉండటం వల్ల వ్యర్థాలకు బురదమయం కావడంతో స్కూల్ బస్సు రాకపోకలకు ఇబ్బంది కలగడంతో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు గురువారం హరిత రహదారి ఎదుట నిరసన వ్యక్తం చేశారు.న విశాఖపట్నం -రాయపూర్ హరిత రహదారి నిర్మాణం గత రెండేళ్ళ నుంచి మాతమూరు గ్రామం సమీపం నుంచి పనుల చేపట్టనున్నప్పటికీ వర్షాలు పడిన సమయంలో మాతుమూరు నుంచి సాలూరు వెళే రహదారిపై పూర్తిగా రహదారి బురద కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని హరిత రహదారి యజమానుల దృష్టికి పలుమార్లు సర్పంచ్ ప్రతినిధి తీసుకెళ్ళినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో గురువారం రహదారిపై విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేయాల్సి వచ్చిందని సర్పంచ్ ప్రతినిధి ధనంజయరావు, ఎంపిటిసి ప్రతినిధి ఎం.అప్పారావు గ్రామస్తులు వాపోయారు. రాకపోకు ప్రతా ్యమ్నాంగా రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. హరిత రహదారి యాజమాన్యం మానవతా దృక్పథంతో ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణానికి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా విద్యా సంస్థల అధినేత మహేశ్వరరావు జన్మదిన వేడుకలు



కొత్తవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలను అదిరోహించిన విద్యా సంస్థల అధినేత కోట్ని మహేశ్వరరావు జన్మదిన వేడుకలు ఎల్లప్పుడూ జరిగుతుండాని యూనివర్సిటీ ఆఫ్ వైస్ చాన్సలర్ దాసరి సూర్యప్రకాశరావు అన్నారు. గురువారం వాగ్దేవి కళాశాలలో కోట్ని మహేశ్వర రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దాసరి సూర్యప్రకాశరావు, ప్రముఖ మాజీ త్యాగమానంద భారతి పాల్గొన్నాని ప్రసంగించారు. విలువలతో కూడిన విద్నఉ అభ్యసిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ కృష్టి పట్టుదలంతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన కోట్ని మహేశ్వరరావుని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రొఫెసర్ డాక్టర్ జోగినాయుడు, కళాశాల డైరెక్టర్స్ సి.హెచ్. ప్రవీణ్‌కుమార్, ఎస్ఈ కుమారిబాబు, కళాశాల ప్రిన్సిపల్ ఎం.లక్ష్మణరావు, ప్రసాద్ శంకరరావు, అద్యాపక బృందం పాల్గొన్నారు.

## దొంగ మస్తర్లు వేస్తే కఠిన చర్యలు



రామభద్రపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో దొంగ మస్తర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉపాధి హామీ పథకం ఏపివో గొలగాని త్రినాధరావు హెచ్చరించారు. మండల పరిధిలో ఇట్ల మామిడిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పులను గురువారం తనిఖీ నిర్వహించారు. పనికి వచ్చిన వేదారుల పేర్లకు మస్తర్లు వేయాలని దొంగ మస్తరు వేస్తే సిబ్బంది సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి వేతన దారుడుకి 300 రూపాయలు చొప్పున తక్కువ కాకుండా పనులు చేయాలని ముఖ్యంగా టనుస్క పూర్తి చేయాలని సూచించారు.

## నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాక : జిల్లా కలెక్టర్



సాలూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

సాలూరు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటనలో భాగంగా సిరివర, బాగుజాల రోడ్లకు మంత్రి గుమ్మిడి సంద్యారాణి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తారని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెఇయజేసిన వివరా ప్రకారం రహదారులు శంకుస్థాపన అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి సంద్యారాణి నియోజకవర్గంలో పర్యటిస్తారన్నారు. జిల్లా ఎస్పీ ఆద్వర్యంలో పోలీస్‌శాఖ ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తుందన్నారు. అంతేకాకుండా ఐటిడిఎ అధికారులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అలాగే అన్ని శాఖాధికారులు పాల్గొంటారని ఎస్పీ తెలిపారు.

## జడ్పీహెచ్ఎస్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిలిచిపోయిన భవనాన్ని పూర్తిస్థాయిలో పనులు చేసి విద్యార్థులకు అందజేశామని ఆమె అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను విద్య అందజేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ప్రధానోపాధ్యాఉడు తోట శంకరరావు అధ క్షతన జరిగిన ఈ కార క్రమంలో ఎంపిడివో ఉమామహేశ్వరి, ఎస్ఎంసి చైర్మన్ ఎస్.సుధారాణి, మండల పార్టీ అధ ్యక్షుడు కలిసేటి కొండయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, మాజీ ఎంఎసి చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, నాయకులు రమణమూర్తి, వెంపటాపు భారతి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్, రోడ్లును పరిశీలించిన ఎంపిపి సింగిరెడ్డి బాస్కరరావు



బాడంగి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

మండలంలోని పిన్నవలస గ్రామంలో డ్రైన్, రోడ్లును ఎంపిడిఒ రామకృష్ణ, ఎంపిపి సింగిరెడ్డి బాస్కరరావు పరిశీలించారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న క్యాటిల్ షేడ్స్ నిర్మాణాలను పరిశీలించారు. అదే విధంగా పిన్నవలస స్కూల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా గురువారం మెనూ ప్రకారంగా లెమన్ రైస్, బాయిల్డ్ ఎగ్, టమాటా చట్నీ ఇవాల్సి ఉంది. ఏదైతే మెనూ గురువారం ఇవ్వాల్లో అదే మెను అమలు చేశారు. దీంతో ఎంపిపి, ఎంపిడిఒ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై వెల్లివెత్తిన వినతులు

గరివిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని గెడ్డపువలసలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వినతులు వెల్లివెత్తాయి. గ్రామానికి చెందిన రెల్లి పైడినాయుడు అనే రైతు తన జిరాయితీ భూమి డి పట్టా భూమిగా రికార్డుల్లో నమోదైందని వినతి పత్రం సమర్పించారు. అలాగే కొండపాలెం 3 ప్రాదేశిక సభ్యుడు యడ్ల సూర్యారావు తనకు చెందిన భూ సమస్యపై తహశీల్దార్‌కి దరఖాస్తు అందించారు. అలాగే పలువురు రైతులు తమ భూ సమస్యలపై రెవెన్యూ అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ చింత బంగారాజు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవడం వల్ల సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. మ్యుటేషన్‌కి అవసరమైన రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదని పేరొ ్కనానరు. భూ తగదాలు, ఇతర భూమి సమస్యలపై దరఖాస్తులు అందివ్వాలని ఆయన ప్రజానీకానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు, టీడీపీ నాయకుడు కుమరాపు రమణ, విఆర్ఒ నీలవేణి, తదితర రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లు

### రూ.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మక్కువ, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

రా ష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ శుక్రవారం సాలూరు నియోజకవర్గం మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ పరిధిలో బాగుజోల గ్రామానికి రానున్నారు. అక్కడ నుంచి సుమారు జిల్లాలో సుమారు రూ.30 కోట్ల నిధులతో సుమారు 19 పనులు ఐటిడిఎ పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపట్టనున్న పనులకు ఆయన శంకుస్థాపన చేయ నున్నారు. ఇందులో సాలూరు మండలం కొదమ పంచాయతీ సిరివర గ్రామానికి రూ.9.50 కోట్లు నిధులతో 9.4 కిలోమీటర్ల రహదారికి బీటి రోడ్డు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయ నున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎం.మాదవరెడ్డి ఆదేశాలతో ఉన్నతాధికారులు గురువారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎఎస్పీ అంకిత సురాన స్పెషల్ జాయింట్ కలెక్టర్ దర్మ చంద్రరెడ్డి, ఐటిడిఎ పివో యశ్వంత్‌రెడ్డి, దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. డిప్యూటీ సీఎంతో వచ్చే వాహనాలను నేరుగా బాగుజాల గ్రామానికి ఎదురుగా ఉన్న పంట పొలాలలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ఎక్కడ సమావేశం లేనందున ఆయా గ్రామాల గిరిజనులతో డిప్యూటీ సీఎం పవన్ క్యాణ్ మమేకం కానున్నారన్న వార్తఉ వినిపిస్తు న్నాయి. దీంతో బాగుజోల గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. డిజిపివో కొండలరావు, డిఎల్‌పివో నాగేశ్వరరావు, విదు ్యత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ చలపతిరావు, దుమా పిడి రామచంద్రరావు, ఐటిడిఎ ఈఈ ఈవోపిఆర్‌డి దేవకుమార్, తహశీల్దార్ ఇబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## సరైన ప్రణాళికతో అభివృద్ధి సాధ్యం

పాచిపెంట, డిసెంబర్ 19 ప్రభాతవార్త :



సరైన ప్రణాళికలతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఎంపిపి బి.ప్రమీల అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిపై మండల కేంద్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించి పేదరికం లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజలు మెరుగైన జీవన ఉపాధి కలిగేలా చేపట్టబోయే ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం బుధ, గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బివిజె పాత్రో, ఈవోపిఆర్‌డి సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జరజాపుపేట సర్వే నం.103,107 భూముల సమస్య పరిష్కరించాలి

### నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల,డిసెంబరు 19 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన సర్వే నం.103,107ల్లోని భూముల సమస్యలను పరిష్కరించాలని నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు రెవెన్యూ అధికారులను కోరారు. జరజాపుపేటలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో రామారావు ఇందుకు సంబంధించిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బి.సుదర్శనరావుకు అందజేశారు. రామారావు మాట్లాడుతూ జరజాపుపేటలో 103, 107 సర్వే నంబర్లలోని భూములు రెవెన్యూ రికార్డుల్లో రైతులకు చెందిన జిరాయితీ భూములని ఉండగా, దేవాదాయ రికార్డుల్లో దేవస్తానం భూములని చెబుతున్నారని వివరించారు. ఫలితంగా రైతులు తమ భూములను అమ్మకాల సమయంలో రిజిస్ట్రేషన్‌కు అడ్డంకులు ఏర్పడుతున్నాయని వివరించారు. సర్వే నం.103లో కేవలం సత్యజ్ఞానానంద ఆశ్రమానికి చెందినది 1.5 ఎకరాలు కాగా ఆ సర్వేలోని మొత్తం భూమి ఆశ్రమానిదేనని దేవాదాయ శాఖ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అలాగే సర్వే నం. 107లోని భూములు విశ్వేశ్వర స్వామి దేవస్తానంవిగా దేవాదాయ శాఖ అధికారులు చెప్పడం దారుణమని అన్నారు. ఈ గ్రామంలో విశ్వేశ్వర స్వామి ఆలయం లేదని, జగ్గరాజుపేట కు గ్రామం పేరుకు బదులు జరజాపుపేట పేరును తప్పుగా నమోదు చేయడం వల్లనే ఈ సమస్య వచ్చిందని, రెవెన్యూ అధికారులు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సుదర్శనరావు ప్రతిజ్ఞ పత్రం చదివి వినిపించారు. ఈ సమావేశంలో టిడిపి, జనసేన నాయకులు అవనాపు సత్యనారాయణ, ఎం.ఎం.నాయుడు, కాళ్ల రాజశేఖర్, కింతాడ కళావతి, అవనాపు మురళీకృష్ణ, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ, కాళ్ల సత్యవతి, బోని వెంకటరమణ, డొంక కృష్ణ, సుంకర ముత్యాలనాయుడు, ఆర్ఐ వేణుగోపాల్, మండల సర్వేయర్ టి.దివ్య మానస, విఆర్ఓలు సౌజన్య, వెంకటలక్ష్మి, ఎడ్ల సన్యాసిరావు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెండు మండలాల వాలీబాల్ పోటీలు

కురుపాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల మధ్య వాలీబాల్ పోటీలను ఈ నెల 20 నుంచి 24 వరకు పోటీలను కురుపాంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువకులు ఆటగాళ్లు శుక్రవారం ఉదయం పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. మొదటి బహుమతి పది వేల రూపాయలు రెండవ బహుమతి ఏడు వేల రూపాయలు ఇవ్వటం జరుగుతుందన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

గజపతినగరం, డిసెంబరు 19 ప్రభాతవార్త



మండలంలోని కొత్తబగ్గాం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లెంక ఈశ్వరరావు కుటుంబీకులు చేసిన అభ్యర్ధన మేరకు మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఆయనకు సిఎం సహాయ నిది నుంచి 62,228 రూపాయిలను మంజూరుచేయించారు. ప్రభుత్వం నుంచి విడుదల అయిన ఈ సొమ్ముకు సంబంధించిన చెక్కును టిడిపి సీనియర్ నాయకుడు, మంత్రి శ్రీనివాస్ తండ్రి కొండపల్లి కొండలరావు చేతుల మీదుగా బుధవారం ఆయన కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు, బోడసింగిపేట సర్పంచ్ జానకిరావు తదితరులు పాల్గొన్నారు

## నెల్లిచెరువు అక్రమణల పరిశీలించిన ఎమ్మెల్యే



పార్వతీపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

చెరువులను ఇష్టారాజ్యంగా ఆక్రమించడం సరైన పద్దతి కాదని దీనిపైఉ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. జిలా కేంద్రంలోని రైతు బజార్ సమీపంలో ఉన్న నల్లి చెరువు అక్రమణలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర గురువారం పరిశీలించారు. చెరువు గర్భంలో నిర్మించిన భవనాలు ఇతర కట్టడాలను పరిశీలించి ఆశ్చర్యానికి గురయ్యారు. పట్టణ నడిబొడ్డులో ఎంతో ఉపయోగకరమైన చెరువు ఇష్టారాజ్యంగా అక్రమణకు గురైనా అధికారులు ఇంతవరకు స్పందించకపోవడంపై ఆరా తీశారు. ప్రభుత్వ స్థలాలకు చెరువులకు రక్షణ లేకపోవడం, అక్రమణలకు రావడం సరైన విధానం కాదని అధికారులు దీనిపై తక్షణం స్పందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆక్రమ నిర్మాణాలు చేపట్టిన వారందరికీ నోటీసులు జారీ చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పలువురు పాల్గొన్నారు.

## నష్ట నివారణకు రైతులు జాగ్రత్తలు పాటించాలి

### వ్యవసాయ శాఖ ఎడిఎ మహరాజన్

గజపతినగరం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



తుపాన్ కారణంగా రైతులు పలు జాగ్రత్తలు తీసుకుని వరి పంటను కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ ఎడి మహరాజన్ అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కోసిన పూర్తిగా ఆరని పనలను తుపాన్ వాతావరణ నేపధ్యంలో కుప్పలు వేసినపుపడు ఎకరాకు 25 కిలల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప ్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లయితే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5 ఉప్పు ద్రావణాన్ని (ప్రతి లీటర్ నీటికి 50 గ్రాముల వంతున కల్లు ఉప్పు కలుపుకోవాలి) పనలపై పడే విధంగా పిచికారీ చేయాలని అన్నారు. ఒక వేళ పొలంలో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకుని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలని అన్నారు. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసిన ఎండబెట్టి నూర్చుకోవాలని అన్నారు. కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షనికి తడవకుండా భద్రపరుచుకోవాలని సూచించారు. నూర్చిన ధాన్యాన్ని 2.3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పల్లో గింజల మొలకెత్తడమే కాకుండా రంగు మారిచడు వాసన వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యంపోగు పెట్టడం వల్ల మొలకెత్తకుండా చెడిపోకుండా నివారించుకోవచ్చని ఆయన అన్నారు. ఎండ కాసిన తర్వాత దాన్యాన్ని ఎండబోసి తూర్పాడర బట్టి నిల్వ చేసుకోవాలని ఎడిఎ మహరాజన్ సూచించారు

## బేస్ క్యాంపును సందర్శించే అవకాశం

మక్కువ, డిసెంబర్ 19 ప్రభాతవార్త



బాగుజోల బేస్ క్యాంపును రాష్ట్ర డిప్యూటీ సీఎం సొంతశాఖ అయిన అటవీశాఖ సందర్శన ఉండే అవకాశం ఉన్నందున అటవీశాఖ అధికారులు బేస్ క్యాంపును సుందరీకరిస్తున్నారు. స్థానిక ఎఫ్ ఎస్ బీట్ అధికారులు అంతా కలిసి బేస్ క్యాంపు ప్రాంతంలో పనులు నిర్వహిస్తున్నారు.

## రైతులు కోతలు, నూర్పిడిలను వాయిదా వేసుకోవాలి

నెల్లిమర్ల, డిసెంబరు 19 ప్రభాతవార్త



మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలోని వరి పొలాలను జిల్లా వ్యవసాయాధికారి వి.టి రామారావు గురువారం పరిశీలించారు. తుఫాన్ హెచ్చరికల నేపధ్యంలో రైతులు కోతలు, నూర్పిడిలు వాయిదా వేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వెయ్యి పరదాలను పంపిణీచేయడం జరిగిందని ఆయన వివరించారు. నెల్లిమర్ల మండలానికి 32 పరదాలు కేటాయంచి పంపిణీచేసినట్లు వివరించారు. నూర్పిడిచేసిన ధాన్యం తడవకుండా ఈ పరదాలు వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మకానికి రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఎంపీటీసి చందక చిన్నంనాయుడు, వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ, ఎఇఓ నాగరాజు, టి.హేమమహేష్,, విఎఎ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
బ్యాంక్ ఆఫ్ ఇండియా
విజయనగరం బ్రాంచ్, విజయనగరం జిల్లా

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV) (రూల్ 8(1) చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇన్‌స్టిట్యూషన్ పేరు)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ / శ్రీమతి సోము అప్పల పైడమ్మ** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.53,94,416/-** (అక్షరాల యాభై మూడు లక్షల తొంభై నాలుగు వేల నాలుగు వందల పదహారు రూపాయలు మాత్రమే) మరియు **తేది.29.06.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-06-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 8 ప్రకారము **తేది.17-12-2024న** దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **రూ.53,94,416/-** మరియు వడ్డీ **బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇన్‌స్టిట్యూషన్ పేరు)** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

ఆంధ్రప్రదేశ్ – 535002, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ & డిస్ట్రిక్ట్, జమ్మునారాయణపురం, 3వ లేన్, ద్వారకా నగర్ లే అవుట్, ప్లాట్ నెం.19 &20 పడమర భాగం, సర్వే నెం.49/2, 4 పార్ట్ వద్ద 310.00 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో అసెస్మెంట్ నెం.1093051222, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.035203, డోర్ నెం.4-127తో, నివాస క్రింది అంతస్తుతో కూడిన భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఎమ్.ఎస్.ఎన్. రాజు గారి ఖాళీ స్థలం, **దక్షిణం :** లే అవుట్ రోడ్డు, **పడమర :** చిన్ని నరసింగరావు గారి ఇంటి ప్రహరీ గోడ, **ఉత్తరం :** లే అవుట్ రోడ్డు.

తేది: 17-12-2024
ప్రదేశం: విజయనగరం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సంగమయ్య కొండ, కూర్మన్న చెరువు కబ్జా..?

## చోద్యం చూస్తోన్న రెవెన్యూ అధికారులు

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



బంజరైన, ఇనామైన, ప్రభుత్వ భూమైన,పట్టా భూమి అయినా చివరకు చెరువు గర్భమైన కబ్జాకు కాదేది అనర్హం అన్నట్లు ఆక్రమణదారుల తీరు ఉంది. ప్రభుత్వ భూములకు, చెరువులకు రక్షణ లేకుండా పోయింది. ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలస పరిధి సుప్రసిద్ధ శైవక్షేత్రం సంగమేశ్వని కొండ వద్ద ఉన్న చిన్న కూర్మన్న చెరువు ఆక్రమణకు గురవుతుంది. ఈ ప్రాంతంలో చెరువులను మింగేసే ఘనులు పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతున్నారు. ముందుగా చెరువును గుర్తించి అభివృద్ధి పేరిట గట్లు శుభ్రం చేస్తామని అధికారుల వద్ద వల వేస్తారు. వారు కూడా రాజకీయ ఒత్తిడులు లేకపోతే వారికి అందవ ల్సిన తీసుకుని మిన్నుకుంటారు. అనంతరం రాజకీయ నాయకులు వద్ద ఆ ప్రాంత అభివృద్ధికి సూత్రప్రాయ మైన సూచనలు చేస్తారు. ఈ ఫోటోలను సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసి వారు ఆక్రమించవల్సిన ప్రాంతానికి చేరుకుని దర్జాగా కబ్జాలకు పాల్పడుతుంటారు. ఆ తరహాలోనే సంగమయ్య కొండ వద్ద ఉన్న చిన్న కూర్మన్న చెరువు ఆక్రమణలకు శ్రీకారం చుట్టారు. సర్వే నెంబర్ 243లో 18 విస్తీర్ణం ఎకరా 90 సెంట్లు. ఖాతా నెంబర్ 20000506 చెరువు గర్భాన్ని చదును చేసే ప్రక్రియను ప్రారంభించారు.

### చదును చేసి చుట్టేస్తున్నారు..:

అభివృద్ధి పేరిట తమ సొంత ఖర్చులతో చదును చేసి సేవా భావాన్ని ప్రదర్శిస్తారు. లోలోపల ఉన్న మాస్టర్ ప్లాన్‌తో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పేరిట సొంతం చేసుకునేందుకు పావులు కదుపుతారు. ఇప్పటికే ఆ ప్రాంతంలోని సగం భూములను ఆధ్యాత్మికత ముసుగులో కబ్జా చేశారు. చెరువును చదును చేసి ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయాలు, సంగమేశ్వరం తిరునాళ్ల సమయంలో వివిధ ఆటల మంటపాలను వేసి వారి వద్ద నుంచి అధిక మొత్తంలో వసూలు చేసేందుకు వ్యూహాన్ని రచించారు. ఈ భూముల ఆక్రమణలో సూత్రధారులపై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

### కొండ నీరంతా చెరువులోకే...

వర్షాలు కురిస్తే ఆ కొండ ప్రాంతంలో నీరు మొత్తం ఈ చెరువులోకి వస్తోంది. దీని ద్వారా దిగువన ఉన్న పంట పొలాల్లోకి అక్కడ నుంచి గడ్డకి వరదనీరు పోతుంది. అటువంటి చెరువును అభివృద్ధి పేరుతో ఆక్రమించడంతో ఆ ప్రాంతంలోని కొండ నీరు ఎటు పోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ భూమి కావడంతో ఆక్రమణదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టేందుకు ఉపక్రమించే సాహసం చేయలేకపోతున్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయని అభిప్రాయంతో ఫిర్యాదులు వస్తే చర్యలు చేపడతామని వెనకకు తగ్గుతున్నట్లు తెలుస్తోంది. ఎప్పటికైనా జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి ఈ ఆక్రమణలు ఆపాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సంచార గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నరసన్నపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త



స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సంచార గ్రంథాలయాన్ని మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు ప్రారంభోత్సవం చేశారు. విశాలాంధ్ర యాజమాన్యం నిర్వహిస్తున్న సంచార గ్రంథాలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విశాలాంధ్ర యాజమాన్యం లాభ, నష్టాలు బ్యారేజ్ వేసుకోకుండా సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నేటి యువత సెల్‌ఫోన్ విడిచిపెట్టి, మన దేశ చరిత్రను తెలియజేసే పుస్తకాలను కొనుగోలు చేసి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు, రావాడ గణపతిరావు, నాయకులు, సంచార వాహనం మేనేజర్ మహమ్మద్ నషీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి

సీతంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని ఐటీడీఏ ఏపీఓ జి.చిన్నబాబు స్పష్టం చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓంద్రుజోల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఆర్‌ఓ ప్లాంట్ పనితీరును తెలుసుకున్నారు. మల్టీ పర్పస్ సెంటర్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గౌరీపేటగూడ, బంజరుగూడ గ్రామాల్లో చేపడుతున్న మల్టీపర్పస్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

# అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందుండాలి : ఎంపీడీఓ ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త




పంచాయతీలలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో గ్రామస్థాయి నుంచి ముందువరుసలో ఉండి, తద్వారా జిల్లాను రాష్ట్రంలో ఉత్తమ స్థాయిలో నిలబెట్టాలని ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించడం, నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు, లింగ అసమానత్వం రూపుమాపడం వంటి లక్ష్యాలు ఏర్పాటు చేసుకున్నామని లక్ష్యాలు, కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా మనం సాధించగలుగుతామని, ప్రస్తుత కార్యక్రమం లో ఈ లక్ష్య సాధన కోసం క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లి మరింత సమర్థవంతంగా ప్రభుత్వ విధానాలు అమలు పర్చి లక్ష్యసాధనలో ప్రపంచంలో మన దేశాన్ని, దేశంలో మన రాష్ట్రాన్ని రాష్ట్రస్థాయిలో జిల్లాని, జిల్లాస్థాయిలో మండలాన్ని ఉత్తమ స్థానంలో నిలబెట్టడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలియజేశారు. విస్తరణ అధికారి జె.ఆనందరావు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు రైతులకు వరం

కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులకు వరం లాంటివని టీడీపీ సీనియర్ నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) అన్నారు. మండలంలోని కురుడు సచివాలయం పరిధిలో పాకివలస గ్రామంలో రెవెన్యూ అధికారులు గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చెందిన వివిధ రకాలైన భూములు సమస్యలు పరిష్కరించుకోవడానికి వేదిక రెవెన్యూ సదస్సులేనని అన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ సిహెచ్.వి.ఎస్.కె.ప్రసాదరావు, రీసర్వే ఉపతహశీల్దార్ పి.శ్రీనివాస్, మండల సర్వేయర్ పీవీఎస్ఆర్ మూర్తి, ఆర్ఐ డి.పవిత్ర, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ ప్రజాప్రతినిధులు బోర అప్పారావు, చింతల సింహాచలం, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

రేగిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నాయిబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పండూరి రమణమూర్తి ఆధ్వర్యంలో రేగిడి ఆముదాలవలస మండల నాయిబ్రాహ్మణ సంఘ ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంటరీ సాధికారిక కమిటీ కన్వీనర్ దల్లవలస శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉమ్మడి శ్రీకాకళం జిల్లా నాయిబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు రమణమూర్తిలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నాయిబ్రాహ్మణ సోదరులు వృత్తి చేయుటకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకని ప్రతి గ్రామంలో ప్రభుత్వం వారు వృత్తి చేసుకొనుటకు ఒక షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి నాయిబ్రాహ్మణ సోదరునికి పెన్షన్ మంజూరు చేయాలని అలాగే మండల సంఘ కార్యకలాపాల కొరకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అరకు పార్లమెంటరీ సాధికారిక కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి యోజన పథకం ద్వారా ప్రతీ నాయిబ్రాహ్మణుడు శిక్షణ తీసుకుని ప్రభుత్వం ఇచ్చిన లోన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వీరఘట్టం, సంతకవిటి, రాజాం, పాలకొండ మండలాల సంఘ అధ్యక్షులు గోపాలం, ఈశ్వరరావు, వెంకటరమణ, అలాగే రేగిడి మండల నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు హాజరయ్యారు



# ఆధార్ స్పెషల్ డ్రైవ్ పరిశీలన

కంచిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలో గల కంచిలి-2 గ్రామ సచివాలయంలో జరుగుతున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను గురువారం ఎంపీడీఓ వి.తిరుమలరావు సందర్శించి 0-6 సంవత్సరాల పిల్లలు, ప్రజలు మరియు విద్యార్థులకు ఈ ఆధార్ స్పెషల్ డ్రైవ్ ద్వారా సేవలను పొందవచ్చునని తెలియజేశారు. అనంతరం తలతం పర గ్రామ పంచాయతీల్లో మినీ గోకులం షెడ్స్‌లను సీసీ రోడ్లును, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. మరియు తలతంపర, కొక్కిలిపుట్టుగ, మండపల్లి గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు.

# ప్రణాళికబద్ధంగా, సమన్వయంతో పని చేయండి

## ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వాధికారులు ప్రణాళికబద్ధంగా, సమన్వయంతో పని చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. కవిటి ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏం జరిగింది అనేది తనకు అనవసరమని ఇకపై మాత్రం ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ వారి సందేహాలు తీర్చాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని దానికి స్థానిక అధికారులు సహకరించి రైతులకు మేలు చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ సిబ్బంది పనితీరు మాత్రం సక్రమంగా లేదని, ప్రభుత్వం తీరప్రాంత రహదారులపై ప్రత్యేక దృష్టి సారించి రహదారులు మంజూరు చేస్తే దానికి అటవీ శాఖ సిబ్బంది కొర్రీలు వేయడం సక్రమంగా లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీరప్రాంత గ్రామాల్లో ఆగి ఉన్న రహదారులు వెంటనే పూర్తయ్యేలా అటవీ శాఖ సిబ్బంది తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఆర్‌అండ్‌బి అధికారులు ఎవరో ఆదేశాలు ఇచ్చే వరకు వేచి చూడకుండా నియోజకవర్గ వ్యాప్తంగా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని, ప్రజలకు అవసరమైన పని ఎంత త్వరగా చేస్తే అంత మంచిదని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యోగులు పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి కె.అప్పలస్వామి, తహశీల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్‌డి శివాజీ పాణిగ్రాహి, మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల నియామకానికి ధరఖాస్తులాహ్వానం

రాజాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాజాం మండల పరిధిలో 6 శాశ్వత రేషన్ దుకాణాలకు డీలర్లు నియామకానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చీపురుపల్లి ఆర్‌డిఓ ఒక ప్రకటన విడుదల చేశారు. ధరఖాస్తుదారులు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత పొంది ఉండాలని, అలాగే వయస్సు 18 నుంచి 40 సంవత్సరాల్లోపు కలిగి, స్థానిక నివాసులై ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 18 నుంచి 26 సాయంత్రం 5 గంటల్లోపు అన్ని పనిదినాల్లో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కానీ, ఆర్డీఓ కార్యాలయంలో కానీ ధరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్క్రూటీ్ని అనంతరం 31న హాల్ టికెట్లు జారీ చేసి జనవరి 5న చీపురుపల్లి జీవిఆర్ జూనియర్ కళాశాల ఉదయం 11 గంటలకు రాత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

సంతకవిటి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం సంతకవిటి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పరిసరాలను, లాకప్ సెల్స్, ప్రాపర్టీ రూంను పరిశీలించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మహిళా సంరక్షణ పోలీసులు, పోలీసు సిబ్బందితో మమేకమై, వారికి దత్తతగా అప్పగించిన గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, భూతగదాలు, గొడవలు, వివిధ రాజకీయ పార్టీల వైరంలు, పాత నేరస్తులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల పేర్లు, గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగం గురించి సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు అందజేయాలన్నారు. పోలీస్ సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మాదక ద్రవ్యాల వలనకలిగే అనర్థాలను ప్రజలు, విద్యార్థులకు 'సంకల్పం' కార్యక్రమంలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాల ఏర్పాటులో స్థానిక వ్యాపారులు, ప్రజల ఎంఎస్‌పిల సహకారం తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద కాషనరీ బోర్డులను, స్టాపర్స్, లైటింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివిధ స్టేషన్ రికార్డ్స్, జనరల్ డైరీ, పార్ట్ 1-5 రికార్డ్స్, హిస్టరీ షీట్స్, ప్రాసెస్ రిజిష్టర్, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, కెడి చెక్ రిజిష్టర్, క్రైమ్‌చార్ట్, క్రైమ్ అబ్‌స్ట్రాక్ట్, బీట్ బుక్స్‌లను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ వార్షిక తనిఖీల్లో రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్రరావు, సెబ్ సీఐ ఏ.వి.లీలారావు, సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు, ఆర్ఎ.వలస ఎస్సై నీలావతి మరియు ఇతర పోలీస్ అధికారులు, ఎంఎస్‌పిలు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేందుకు కృషి

## వర్మీ కంపోస్ట్ యార్డులను పరిశీలించిన డీపీఓ భారతి సౌజన్య

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేందుకు పంచాయతీల్లో చెత్త సంపద కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీపీఓ కె.భారతి సౌజన్య అన్నారు. మండలంలో దూసి, కలివరం గ్రామాల్లో గల చెత్త సంపద కేంద్రాలను గురు వారం పరిశీలించారు. గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించి తడి, పొడి చెత్తలను వేరు వేరుగా చేసి వర్మీ కంపోస్టును తయారు చేయాలన్నారు. వర్మీ కంపోస్టు ద్వారా పంచాయతీలకు ఆదాయం లభిస్తుందన్నారు. వర్మీ కంపోస్టు తయారీలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు. అనంతరం దూసి, కొర్లకోట గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహించరాదని సూచించారు. ఇంటి పన్ను వసూలు కోసం స్వర్ణ పంచాయతీ వర్క్ విధానాన్ని పరిశీలించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకి పంచాయతీల్లో శతశాతం ఇంటి పన్ను వసూలు జరగాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలు జరగాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఈఓపిఆర్‌డి అన్నెపు గోపాలరావు, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, ప్రసన్న, శ్రీనివాస్, సాగర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయ పార్వతి

వీరఘట్టం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వాసుపత్రుల్లో సరైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయపార్వతి అన్నారు. గురు వారం మండలంలోని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. రోగుల ఆరోగ్య తనిఖీ వివరాలు, ఓపి రికార్డుల్లో పరిశీలించారు. సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కడైనా ఉంటుందా అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యపర్యవేక్షకులు గ్రామాల్లో విరివిగా సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలలో వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించి వినియోగించిన,మిగిలిన స్టాకు వివరాలు ఎప్పటికప్పుడు ఇ-విన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఫార్మాసిస్ట్‌కు సూచించారు. ఐఎల్ఆర్, బ్యాటరీ పనితీరును ఎప్పటికప్పుడు గమనించా లన్నారు. అత్యవసర మందులు, కుక్కకాటు, పాముకాటు ఇంజక్షన్ల లభ్యత పరిశీలించారు. కాన్పులు రిజిష్టర్ పరిశీలించారు. జనన ధృవీకరణపత్రాలను సకాలంలో అందజేయాలన్నారు. వార్డు, ల్యాబ్, లేబర్ రూం పరిశీలించారు. వైద్యపరికరాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ఆరా తీశారు. ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలు పురోగతి సాధించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యసేవలు అందజేయడంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ మానస, కార్యాలయ డెమో యోగీశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సుస్థిరమైన అభివృద్ధితో మెరుగైన జీవన విధానంతో గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీఓ రోణంకి వెంకటరావు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి పల్లెల్లో అభివృద్ధి బాటలు వేయడానికి సం కల్పించిందన్నారు. గ్రామాల్లో ఆరోగ్యకరమైన పరిస్థితులు కల్పన, గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛమైన నాణ్యమైన తాగునీరు కల్పన, పరిసరాలు పరిశుభ్రత వంటి పరిస్థితులను, అపరిశుభ్రత వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించేందుకు శిక్షణ కార్యక్రమాలు అందించినట్లు ట్రైనర్స్ తెలిపారు. నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమానికి అన్ని విభాగాల సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు సుశిక్షితులైన శిక్షకులు, ఏఓ వాసుదేవరావు, ఈఓపిఆర్‌డి గోపాలరావు, సంతోష్, పాల్గొన్నారు.

# ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ పనుల మరమ్మతుల కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ గురువారం తెలిపారు. ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో గల సాగునీటి కాలువల్లో గుర్రపు డెక్క, మురుగు కాలువల్లో తూటికాడ తొలగింపు కోసం 20 పనులకు 17.93 లక్షల రూపాయల నిధులు, నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్‌లో అత్యవసర పనుల మరమ్మతుల కోసం 17 పనులకు 58.40 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సాగునీటి కాలువల ద్వారా ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఇబ్బందులకు అధిగమించేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కూన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన స్పెషల్ గైస్ ఫౌండేషన్ సంస్థ

కవిటి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గల మూడు మండలాల్లోని కస్తూర్బా బాలికల పాఠశాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన కొత్తగా పాఠశాలలో జాయిన్ అయిన ఆరవ తరగతి విద్యార్థులకు దుప్పట్లు కొరత ఉంటుంది. అందు వలన గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి ఆట ఆవర తరగతి విద్యార్థులకు దుప్పట్లు మరియు అవసరమైన సామాగ్రిని సంస్థ సభ్యులు విద్యార్థులకు అందజేశారు. ఇందుకు సహకరించిన దాతలకు ఎస్జీఎఫ్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# రూ.33లక్షలతో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ రహదారికి సీసీ పనులు

కొత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామ పంచాయతీ మహసింగి గ్రామ శివారున గల శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ రహదారి మార్గానికి ఎట్టకేలకు సీసీ పనులు స్థానిక నేతలు లోతుగెడ్డ ఇందిర రామ్, లోతుగెడ్డ భగవాన్ దాస్‌నాయుడు మరియు పడాల వెంకటకృష్ణల ఆధ్వర్యంలో సుమారు రూ.33లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్నట్లు తెలిపారు. జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కొత్తూరు తెదేపా నేత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పరిశీలించారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ రైతులందరి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని ఆయన రైతులకు వివరించారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీవరప్రసాదరావుతో పాటు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దుర్గాప్రసాద్, లోతుగెడ్డ ఇందిరారామ్, లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, పడాల వెంకటకృష్ణ, లోతుగెడ్డ కృష్ణ, ఎద్దు లక్ష్మణరావు, ఆదరి తిరుపతిరావు, పెద్దకోట వైకుంఠరావు, ఎద్దువెంకటరమణలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పీసా ఎన్నికలకు సర్వం సిద్ధం

సీతంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సీతంపేట మండలంలో నిర్వహించనున్న పీసా ఎన్నికలు సర్వం సిద్ధం చేయడం జరిగిందని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పోటీ చేయు అభ్యర్థులు తమ నామినేషన్‌ను ఉదయం 9.30 నుంచి 11.00 గంటల లోపు సంబంధిత ఎన్నికల అధికారికి సమర్పించారన్నారు. 11 గంటల తర్వాత ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు నిర్వహించుటకు మొత్తం ఓటర్లలో 1/3 కోరం తప్పనిసరిగా ఉండాలని కోరంలో 50 శాతం గిరిజనులై ఉండాలన్నారు. మర్రిగూడ, శంభం, ఆడలి, ఎగువతొత్తడి పెదరామ, దేవనాపురం, దారపాడు, మానాపురం, మండ బుడ్డడుగూడ, సామరెల్లి, జల్లార కుడ్డపల్లి, కడగండి రోలుగుడ్డి, గడిగుజ్జి, పుబ్బాడపెద్ద, పల్లంకివలస, మూర్తిగాడి గూడ, దిగువ దారబ పంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలన్నారు.

# గాంధీనగర్‌లో విద్యుత్ సమస్యకు మోక్షం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు గాంధీనగర్‌లో విద్యుత్ సమస్యకు మోక్షం లభించింది. విద్యుత్ స్తంభాలు లేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్ ఎలక్ట్రికల్ ఏఈ కిల్లి గోవిందరావు దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో 5 విద్యుత్ స్తంభాలను హుటాహుటిన ఏర్పాటు చేశారు. ఏఈకి, సిబ్బందికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను అమిత్‌షా వెనక్కి తీసుకోవాలి

కొత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను కొత్తూరు దళిత మహాసభ తీవ్రంగా ఖండించింది. గురువారం సాయంత్రం స్థానిక నాలుగురోడ్ల కూడలిలో కొత్తూరు దళిత మహాసభ నేతలు జలరిపిన నిరసన కార్యక్రమంలో వారంతా మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు నిరసనలు మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అమిత్‌షా డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో దళిత మహాసభ నాయకులు టొంపల తిరుపతిరావు, వడమ శ్రీనివాసరావు, బిఎస్పీ నాయకులు బొడ్డేపల్లి కృష్ణారావు, మోజూరు రమేష్‌బాబు, గుడబండి సింహాచలం, టొంపల రామకృష్ణ, దూళి అప్పన్న, ఆర్.రాజారావు, పాగోటి బాబూరావు, సల్ల మన్మధరావు, బసవల వెంకటరావు, తలచంద్రి రాంబాబు, వడమ జవరాజు, కె.రవి తదితరులు పాల్గొన్నారు.

20-12pg10exHMNWJQE.qxdo/p:20-12pg10exHMNWJQE.qxd 1/1/02 7:42 AM Page 1



# తొలిసారి ఖోఖో ప్రపంచ కప్

## జనవరి 13 నుండి 19 వరకూ భారత్‌లో మ్యాచ్‌లు

## పాల్గొంటున్న 24 దేశాల పురుష, మహిళ జట్లు





**ఢిల్లీ:** తొలిసారిగా ఖోఖో ప్రపంచ టోర్నమెంట్ జరగబోతోంది. భారత్ వేదిక జరగబోతున్న ఈ ఖోఖో ప్రపంచ లీగ్ పోటీలు జరగనున్నాయి. వచ్చే నెలలో జరిగే ప్రప్రథమ ఖో ఖో ప్రపంచ కప్ షెడ్యూలును ఖరారు చేశారు. జనవరి 13వ తేదీ నుండి 19వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇందులో భాగంగా 13 నుంచి 16వ తేదీవరకు లీగ్ దశ మ్యాచ్లు జరుగుతాయి. 17వ తేదీన నాలుగు క్వార్టర్ ఫైనల్స్ పోటీలు నిర్వహిస్తారు. మరుసటి రోజే అంటే 18వ తేదీన సెమీఫైనల్స్, ఇరు విభాగాల్లో 19న జరిగే ఫైనల్స్‌తో ఈ ఖోఖో టోర్నీ ముగియనుంది. ఈ పోటీల్లో 24 దేశాలకు చెందిన మహిళ, పురుష జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో 21 పురుషుల జట్లు, 20 మహిళా జట్లు బరిలోకి దిగుతాయి. భారత్ ఆతిథ్యమిచ్చే ఈ గ్రామీణ క్రీడ మెగా ఈవెంట్లో పురుషుల విభాగంలో చిరకాల ప్రత్యర్థుల మధ్య జనవరి 13న జరిగే తొలి మ్యాచ్‌లో ప్రపంచ కప్పు తెరలేవ నుంది. భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగేపోటీకి ముందుగా అట్టహాసంగా ప్రారంబోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంతో పాటు, గ్రేటర్ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ టోర్నీ కోసం జవహర్‌లాల్ స్టేడియంలో ప్రస్తుతం భారత పురుషులు, మహిళా జట్ల ప్రాబబుల్స్‌కు శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఇందులో నుండి తుది జట్లను త్వరలోనే ప్రకప్రటిస్తామని భారత ఖోఖో సమాఖ్య (కేకేఎఫ్ఐ) అధ్యక్షుడు సుధాన్షు మిట్టల్ చెప్పారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ ఈ మెగా ఈవెంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్య వహరిస్తున్నట్లు చెప్పారు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్ నిర్వహణ నిమిత్తం 615 మంది ప్లేయర్లు, 125 మంది సహాయ సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

# టి20 సిరీస్ బంగ్లా సొంతం

## వెస్టిండీస్‌పై 2-0 ఆధిక్యం

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను బంగ్లాదేశ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 20 పరుగుల తేడాతో కైవసం చేసుకుంది. రెండో టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో షమీమ్ హుస్సేన్ (17 బంతుల్లో 35 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. షమీమ్ మెరుపు ఇన్నింగ్స్ ఆడకపోయుంటే బంగ్లాదేశ్ ఈ మాత్రం స్కోరైనా చేయలేకపోయేది. మెహిదీ హాసన్ మిరాజ్ 26 పరుగులు, జాకిర్ అలీ 21 పరుగులు, మహిదీ హాసన్ 11 పరుగులు, స్యా సర్కార్



11 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు విండీస్ బౌలర్లలో మోటీ 2 వికెట్లు, అకీల్ హోసేన్, రోస్టన్ ఛేజ్, అల్జరీ జోసఫ్, ఒటెద్ మెకాయ్ తలో వికెట్‌ను పడగొట్టారు. ఇక 130 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిం డీస్, బంగ్లాదేశ్ బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో 18.3 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది. తస్కిన్ అహ్మద్ 3 వికెట్లు, మెహిదిహాసన్, తంజిమ్ హాసన్ సకీబ్, రిషద్ హుసేన్‌తలో 2 వికెట్లు, హాసన్ మహమూద్ ఓ వికెట్ తీసి విండీస్ను దెబ్బకొట్టారు. కాగా విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ (32), అకీల్ హుసేన్ (31), జాన్సన్ ఛార్లెస్ (14) మాత్రమే త్ర రెండంకెల స్కోర్లు చేశారు. బంగ్లాదేశ్‌కు వెస్టిండీస్‌తో ఆరేళ్ల తర్వాత తొలి సిరీస్ విజయం ఇది. బంగ్లాదేశ్ చివరిసారి 2018లో వెస్టిండీస్‌పై టీ20 సిరీస్ విక్టరీ సాధించింది. బంగ్లాదేశ్ వెస్టిండీస్‌ను వారి సొంత గడ్డపై చిత్తు చేయడం విశేషం.

# దిగ్గజాలు గుడ్ బై



## భారత్ క్రికెటర్ల షాకింగ్ రోహిత్, కోహ్లీ, జడేజాల రిటైర్మెంట్

**ఢిల్లీ:** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వంటి దిగ్గజాలు ఈ ఏడాది టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైరయ్యారు. వీరితో పాటు పలువురు ఇతర క్రికెటర్లు 2024లో తమ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికారు. విరాట్, రోహిత్, జడేజా మినహా మిగతా క్రికెటర్లందరూ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ తన టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు విరామం ఇచ్చాడు. భారత్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపిన రోహిత్ టెస్టు, వన్డే క్రికెట్‌లో కొనసాగుతున్నాడు. 159 టీ20 మ్యాచ్‌లు ఆడి 4231 పరుగులు చేశాడు. ఇక రోహిత్‌తో పాటు, విరాట్ కోహ్లీ టీ20 ప్రపంచ కప్ గెలిచిన వెంటనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను టీ20 ఇంటర్నేషనల్ నుంచి మాత్రమే రిటైరయ్యాడు. కోహ్లీ ఇప్పటికీ టెస్ట్, వన్డే క్రికెట్ ఆడుతున్నాడు. అతడు 125 టీ20 మ్యాచుల్లో 4188 పరుగులు చేశాడు. రోహిత్, విరాట్‌ల జాబితాలో భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా చేరాడు. జడేజా టీ20 ప్రపంచ ఛాంపియన్ అయిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి కూడా రిటైర్ అయ్యాడు. అయితే టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించలేదు. జడేజా భారత్ తరపున 74 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే భారత్ తరపున 9 టీ20లు, 73 వన్డేలు ఆడిన కేదార్ జాదవ్ ఈ ఏడాది జూన్‌లో రిటైర్మెంట్ ప్రకటించాడు. సోషల్ మీడియా ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిం చాడు. భారత్ తరపున మూడు వన్డేలు, మూడు టీ20 ఇంటర్నే షనల్ మ్యాచ్‌లు ఆడిన సిద్ధార్థ్ కౌల్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా వీడ్కోలు పలికాడు. నవంబర్ 28న అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెం ట్ ప్రకటించిన సిద్ధార్థ్ ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నాడు. 2011లో భారత్ తరపున టెస్టుల్లో అరంగేట్రం చేసిన వరుణ్ ఆరోన్ ఫిబ్రవరి 2024లో రెడ్ బాల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను తన సోషల్ మీడియా పోస్ట్‌లో నేను 2008 నుంచి రెడ్ బాల్ క్రికెట్ ఆడుతున్నాను. నేను వేగంగా బౌలింగ్ చేయడం వల్ల చాలా గాయాలయ్యాయి. ఈ ఫార్మాట్‌లో వేగంగా బౌలింగ్ చేయడానికి నా శరీరం నన్ను అనుమతించదని ఇప్పుడు నేను అర్థం చేసుకున్నాను. అందుకే, నేను క్రికెట్‌కు దూరం గా ఉండాలని నిర్ణయించుకున్నాను అని వెల్లడించాడు. బ్యాటింగ్ తోనే కాకుండా వికెట్ కీపింగ్‌తోనూ అభిమానుల మనసు గెలుచు కున్న దినేష్ కార్తీక్, ఈ ఏడాది జూన్ 1న తన 39వ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. కార్తీక్ కూడా ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. అతను ఇప్పుడు వ్యాఖ్యతగా కనిపిస్తున్నాడు. భారత్ తరపున టెస్టులు, వన్డేలు ఆడిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా కూడా ఈ ఏడాది క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. నవం బర్ 2024లో తాను క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు చెప్పాడు. అతను 40 టెస్టులు, 9 వన్డేలు ఆడాడు. కాగా ఐపీఎల్‌లో 93 మ్యాచ్‌లు ఆడిన సౌరభ్ తివారీ.. టీమిండియా తరపున 3 వన్డేలు ఆడాడు. సౌరభ్ ఈ ఏడాది ప్రారంభంలో తన అంతర్జాతీయ క్రికెట్‌కు స్వస్తి పలికాడు. ప్రస్తుతం లంక టీ10 సూపర్ లీగ్‌లో నువారా ఎలియా కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. భారత స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ ఈ ఏడాది ఆగస్టులో క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను అంతర్జాతీయ, దేశీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ధావన్ భారత్ తరపున 167 వన్డేలు, 34 టెస్టులు, 18 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు.



# కబడ్డీ లీగ్‌లో ప్లే ఆఫ్స్‌కు యూపీ, పట్నా

**ఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో యూపీ యోధాస్, పట్నా పైరేట్స్ జట్లు ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లాయి. లీగ్‌లో భాగంగా పుణేలో జరుగుతున్న మ్యాచ్‌ల్లో పట్నా పైరేట్స్ 41-37 పాయింట్ల తేడాతో తెలుగు టైటాన్స్‌పై విజయం సాధించింది. తద్వారా 20 మ్యాచ్లో 13 విజయాలు, 6 పరాజయాలు, ఒక టైతో 73 పాయింట్లు ఖాతాలో వేసుకున్న పైరేట్స్ పట్టికలో రెండో స్థానానికి చేరింది. మరోవైపు 21 మ్యాచ్‌ల్లో 11 విజయాలు, 10 పరాజయాలతో 61 పాయింట్లతో ఉన్న తెలుగు టైటాన్స్ పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది. కీలక పోరులో పట్నా పైరేట్స్ తరఫున దేవాంక్ 14 పాయింట్లతో విజృంభించగా, దీపక్, అంకిత్ చెరో ఆరు పాయింట్లతో అతడికి అండగా నిలిచారు. మరోవైపు ఇతర జట్ల ఫలితాల ఆధారంగా యూపీ యోధాస్ కూడా ప్లే ఆఫ్స్‌లోకి అడుగు పెట్టింది. యోధాస్ బరిలోకి దిగకపోయినా, లీగ్‌లో 20 మ్యాచ్‌లు ఆడి 11 విజయాలు, 6 పరాజయాలు, 3 టైలతో 69 పాయింట్లు ఖాతాలో వేసుకొనిపట్టికలో నాలుగో స్థానానికి చేరిప్లే ఆఫ్స్ బెర్తు ఖరారుచేసుకుంది. కాగా మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ జట్టు 31 పాయింట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తలైవాస్ 60-29 పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌ను మట్టికరిపించింది. తలైవాస్ తరఫున మోయిన్, హిమాన్షు చెరో 13 పాయింట్లతో చెలరేగారు. ఈ ఇద్దరూ సూపర్ రెయిడ్లతో విజృంభించడంతో తలైవాస్ ఏకపక్ష విజయం సాధించింది.



# తొలి వన్డేలో పాక్ బోణీ

## దక్షిణాఫ్రికాపై 3 వికెట్ల తేడాతో విజయం

**ఢిల్లీ:** తొలి వన్డే దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ బోణీ కొట్టింది. పార్ల్‌లో జరిగిన తొలి వన్డేలో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సఫారీలు నిర్దేశించిన 240 పరుగుల లక్ష్యఛేదనలో పాక్ 49.3 ఓవర్లలో 2427 స్కోరు చేసింది. మొదట దక్షిణాఫ్రికా 9 వికెట్లకు 239 పరుగులు చేసింది. క్లాసెన్ 86 పరుగులతో అర్థ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా, స్పిన్నర్లు సల్మాన్ అఘా (4/32), అబ్రార్ అహ్మద్ (2/32) ఆ జట్టును దెబ్బ కొట్టారు. అనంతరం ఓపెనర్ సయిమ్ ఆయూబ్ (109; 119 బతుల్లో 10 4, 3 6) శతకానికి, సల్మాన్ అఘా (82 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ తోడవడంతో లక్ష్యాన్ని పాక్ 49.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సఫారీ బౌలర్లలో బార్ట్మన్ (2/37), రబాడ (2/48) రాణించారు.

# జీవితకాల కనిష్టానికి రూపాయి



**ముంబై, డిసెంబరు 19:** మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా పడిపోయింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసా కావడం విశేషం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ, 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈ క్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిమాణాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారత పడుతుంది. ఇక్కడి నుంచి నగదును డాలర్లలోకి మారిస్తే, మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చిం చాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్ల లోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే దేశీయ ఐటి, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

# ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై,డిసెంబరు 19:** ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. వాస్తవానికి ఈ కంపెనీని ప్రముఖ ఇన్వెస్టర్ రేఖాఝున్‌ఝున్ వాలా నేతృత్వంలో నిర్వహించ బడుతున్న సంగతి



తెలిసిందే. ఈ క్రమంలో గురువారం మెయిన్ కేటగిరీలో వచ్చిన కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో ఇష్యూ ధర కంటే 43 శాతం ప్రీమియం ధర రూ.1,900 వద్ద జాబితాను నమోదు చేయగా, బీఎస్ఈలో స్టాక్ 39.65శాతం ప్రీమియం రేటు రూ.1,856 వద్ద ప్రయాణాన్ని మొదలుపెట్టాయి. ఇష్యూ పెట్టుబడిదారుల నుంచి భారీగా డిమాండ్ చూడటంతో మొత్తంగా 52.68 రెట్లు బిడ్స్ అందుకుంది. ప్రధానంగా క్వాలిఫైడ్ ఇన్వె స్టర్ల కేటగిరీ అత్యధికంగా 80.64 రెట్లు సబ్ స్క్రిప్షన్ అందుకుంది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2,497.92 కోట్లను సమీకరించాలని లక్ష్యంతో వచ్చింది. ఇక్కడ గమనించా ల్సిన విషయం ఏమిటంటే ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద వస్తున్న ఐపీవో కింద కంపెనీ 1.88 కోట్ల ఈక్విటీ షేర్లు ఓఎఫ్ఎస్ సేల్ కోసం ఉంచింది. సాధారణ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపీవో డిసెం బర్ 12 నుంచి డిసెంబర్ 16 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో షేర్ ప్రైస్‌బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.1265-1329 మధ్య ప్రకటించింది. అలాగే కనీస పెట్టుబడి కోసం లాట్ పరిమాణాన్ని 11 షేర్లుగా ఉంచింది. దీని వల్ల రిటైల్ పెట్టుబడి దారులు ఐపీవోలో పాల్గొనటానికి కనీసం రూ.14,619 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. ఇదేక్రమంలో కంపెనీ రిటైల్ఇన్వెస్టర్ల కేటగిరీకి 10శాతం, నాన్ ఇన్స్టిట్యూష నల్ ఇన్వెస్టర్లకు 15శాతం కేటాయించగా, మిగిలిన వాటా లను క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బయ్యర్స్‌కోసం రిజర్వు చేసింది. ఇక కంపెనీ ప్రమోటర్ల విషయానికి వస్తే, సచిన్ గుప్తా, రేఖా ఝున్ ఝున్ వాలా, ఆర్యమాన్ ఝున్ ఝున్ వాలా ట్రస్ట్, ఆర్యవీర్ ఝున్ ఝున్ వాలా ట్రస్ట్, నిషా ఝున్ ఝున్ వాలా ట్రస్ట్ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. 2006లో స్థాపించబడిన కంపెనీ హెల్త్ కేర్ రంగంలోని సంస్థలకు అడ్మినిస్ట్రేషన్ వర్క్ నిర్వహణ సేవలను అందిస్తోంది.



# ఎస్ఎంఇ ఐపిఒ రూల్స్ మరింత కఠినం

**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపీవోల కోలాహలం నిరంతరాయంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రధానంగా ఎస్ఎమ్ఇ ఐపీవోల కోలాహలం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి వీటి ఐపీవోల విషయంలో ఆంక్షల ను మరింత కఠినతరం చేస్తూ పెట్టుబడిదారుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత అందిస్తోంది. గతంలోనూ ఎస్ఎమ్ఈఐపీవోలతో అప్ర మత్తంగా ఉండాలని సెబి ఇన్వెస్టర్లను అలర్ట్ చేసిన సంగతి తెలిసిందే. కొన్ని రోజులుగా మార్కెట్లో జాబితాకివస్తున్న ఎస్ఎమ్ఈ ఐపీవోలు ఇన్వెస్టర్లకు తొలిరోజునే భారీ లాభాలను ఆర్జించిపెడుతున్న సంగతితెలిసిందే. అయితే ఈ కేటగిరీ ఐపీవోలు అధిక వాల్యుయేషన్లను కలిగి ఉంటున్నాయని కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటిసందర్భంలో మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి ఎస్ఎమ్ఇ ఐపీవోలకోసం నియంత్రణఫ్రేమ్‌వర్క్‌ను కఠినతరం చేసింది. ప్రధానంగా ప్రమోటర్ సంస్థలకు రుణాల తిరిగి చెల్లించడానికి కంపెనీలు నిధులను ఐపీవోల ద్వారా సమీకరించకుండా నిరోధించేటప్పుడు గత మూడేళ్లలో కనీసం రెండు సంవ త్సరాల్లో నిర్వ హణ లాభాలను కలిగి ఉన్నసంస్థలను మాత్రమే అనుమతి ఇవ్వాలని తాజాగా నిబంధనల్లో మార్పులు చేసింది. ప్రస్తుతంతెస్తున్న మార్పులు ఎస్ఎమ్ఈ ఇష్యూల కోసం ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయటంతో పాటు మంచి ట్రాక్ రికార్డు కలిగిన స్మాల్అండ్ మీడియం స్కేల్ కంపెనీలు ప్రజల నుంచి వ్యాపారానికి అవసరమైన నిధులను సమీకరించుకుని స్టాక్‌మార్కెట్లో జాబితా కావటానికి అవకాశం కల్పించనుంది. తద్వారా పెట్టుబడిదారుల ప్రయోజనాలను పరిరక్షించాలని సెబి యోచిస్తోంది. ఇదే క్రమంలో తాజాగా తెచ్చిన ఎస్ఎమ్ఈల లాభదాయకత నిబంధనలను పరిశీలిస్తే, కంపెనీల నిర్వహణ లాభం ఐపీవో ముసాయిదా దరఖాస్తుకు ముందు మూడు ఆర్థిక సంవత్సరాల్లో కనీసం రెండింటిలో రూ.కోటి కలిగి ఉండాలని సెబి వెల్లడించింది. ఇదే క్రమంలో కొత్త రూల్స్ ప్రకారం ఇకపై ఎస్ఎమ్ఈలు తమ ఐపీవోలో ఆఫర్ ఫర్ సేల్ కింద మెత్తం ఇష్యూలో కేవలం 20 శాతం వరకు మాత్రమే డబ్బును రైజ్ చేయటానికి వీలు కల్పించబడింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.